RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 16 శుక్రవారం 22 - 08 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

## కాళేశ్వరం నివేదిక..

# హై కోర్టులో వాడివేడిగా వాదనలు

మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో గురువారం విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పిటిషనర్లు పేర్కొన్నారు.




హైదరాబాద్,ఆగస్టు21 : మాజీ సీఎం కేసీఆర్ , మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ నివేదికపై వేసిన పిటిషన్లపై తెలంగాణ హై కోర్టులో విచారణ జరిగింది. రెండు పిటిషన్లను కలిపి హైకోర్టు చీఫ్ జస్టిస్ బెంచ్ విచారించింది. ఐదు అంశాలను ప్రేయర్‌గా పేర్కొన్నారు పిటిషనర్లు. కేసీఆర్ తరపున వాదనలను సుప్రీంకోర్టు న్యాయవాది సుందరం వినిపించారు. కాళేశ్వరం కమిషన్ నివేదిక రద్దు చేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. కాళేశ్వరం కమిషన్‌ను నియమిస్తూ గత ఏడాది జీఓను కొట్టేయాలని కేసీఆర్, హరీష్‌రావు కోరారు. తమకు కమిషన్ నివేదికను ఇవ్వలేదని కేసీఆర్, హరీష్‌రావు పేర్కొన్నారు. కమిషన్ విచారణ సమయంలో యాక్ట్ సెక్షన్ 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని పిటిషన్‌లో సుందరం తెలిపారు.ఎలాంటి ఆధారాలు లేవు.. కేసీఆర్ తరపు న్యాయవాది సుందరంకాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోరాదని పిటిషన్‌లో సుందరం వెల్లడించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా బీఆర్ఎస్‌ని అప్రదిష్టపాలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్ని స్తోదని పిటిషనర్ తరుపు న్యాయవాది సుందరం తెలిపారు. - మిగతా 2 లో

# ట్రాన్స్‌జెండర్లకు సర్కార్ బంపర్ ఆఫర్

- ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది.
- పలు ప్రభుత్వ సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ విధుల్లో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది.



హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్లకు మరో బంపర్ అఫర్ ప్రకటించింది. ట్రాన్స్‌జెండర్ సమాజానికి ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. పలు ప్రభుత్వ సంస్థల్లో ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ విధుల్లో నియమించేందుకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే గత ఎనిమిది నెలలుగా హైదరాబాద్‌లో - మిగతా 2 లో

# కేటీఆర్‌కు మంత్రులు స్ట్రాంగ్ కౌంటర్



**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై**

**మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు.**

**థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండిపడ్డారు**

**థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు.**

హైదరాబాద్, ఆగస్టు 21: కేటీఆర్ చేసిన కామెంట్స్‌పై మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటూ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క మండిపడ్డారు థర్డ్ గ్రేడ్ ప్రభుత్వం అంటే ఏంటో కేటీఆర్ చెప్పాలన్నారు. - మిగతా 2 లో

## 18 వేల కోట్ల ప్రాజెక్టులను

# ప్రారంభించనున్న ప్రధాని మోదీ

- 18000 ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా
- సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు.
- గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జ్ కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది.



ఢిల్లి : భారత ప్రధాని నరేంద్ర మోదీ బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శుక్రవారం పర్యటించనున్నారు. పర్యటన సందర్భంగా రెండు రాష్ట్రాల్లో 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్‌లో 13 వేల కోట్ల రూపాయల ప్రాజెక్టులను, పశ్చిమ బెంగాల్‌లో 5,200 కోట్ల రూపాయల ప్రాజెక్టులను ప్రారంభించనున్నారు. బీహార్ పర్యటన సందర్భంగా రెండు రైళ్లను ప్రారంభిస్తారు. గయ, ఢిల్లీల మధ్య తిరిగే అమ్రిత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలును.. - మిగతా 2 లో

## రాహుల్ గాంధీ డ్రైవర్ పై

# ఎఫ్ఐఆర్ నమోదు

**కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం**




బీహార్‌లో రాహుల్ గాంధీ 'ఓటర్ అధికార్ యాత్ర'లో అపశ్రుతి

కాన్వాయ్ వాహనం తగిలి పోలీసు కానిస్టేబుల్‌కు గాయాలు

రాహుల్ గాంధీ వాహన డ్రైవర్‌పై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు

ఈ ఘటనపై రాహుల్‌ను విమర్శించిన

బీజేపీ నేత షెహజాద్ పూనావాలా

గాయపడిన కానిస్టేబుల్‌కు రాహుల్ గాంధీ పరామర్శ

## పార్లమెంట్ నిరవధిక వాయిదా


# ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం

- జూలై 21 నుంచి నేటి వరకు జరిగిన కార్యకలాపాలు
- ఈ సమావేశాల్లో 14 బిల్లులను ప్రవేశపెట్టిన కేంద్రం
- ఆపరేషన్ సిందూర్‌పై జూలై 28, 29 తేదీల్లో జరిగిన ప్రత్యేక చర్చ



ఢిల్లి : పార్లమెంట్? వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయి. దీంతో సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు స్పీకర్? ఓం బిర్లా. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడంతో నివధికంగా వాయిదా వేశారు. అటు ఆన్?లైన్? గేమింగ్? బిల్లును ఆమోదించిన తర్వాత రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది. - మిగతా 2 లో

## జీఎస్టీలో 2 శ్లాబుల ప్రతిపాదనకు మంత్రుల బృందం ఓకే





ఢిల్లి : ప్రజలపై జీఎస్టీ భారం తగ్గనుంది. జీఎస్టీ పన్నుల విధానంలో సంస్కరణలు అమలు చేయాలని నిర్ణయించిన కేంద్రం 5, 12, 18, 28 శాతంగా ఉన్న నాలుగు స్లాబ్‌ల స్థానంలో 5, 18శాతం స్లాబ్‌లను మాత్రమే కొనసాగించాలని ప్రతిపాదించింది. 12, 28 స్లాబ్‌లను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. ఈ ప్రతిపాదనకు ఆరు రాష్ట్రాల మంత్రులతో కూడిన బృందం ఆమోదం తెలిపినట్లు బిహార్ ఉప ముఖ్యమంత్రి, జీవోఎం కన్వీనర్ సామ్రాట్ చౌదరీ తెలిపారు. దిల్లీలో జరిగిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో పాటు హానికర ఉత్పత్తులకు 40 శాతం జీఎస్టీ విధించేందుకు ఆమోదం తెలిపారు. కాగా, జీఎస్టీ కౌన్సిల్‌లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. జీఎస్టీ పన్ను స్లాబ్‌ల తగ్గింపుతో ప్రజలు, రైతులు, ఎంఎస్ఎంఈలకు ధరల భారం నుంచి కొంత మేర ఊరట లభించనుంది. అల్ట్రా లగ్జరీ కార్లపై - మిగతా 2 లో

## కడప జిల్లాలో 250 మెగావాట్ల

# సోలార్ పవర్ ప్రాజెక్టు

- ముగిసిన రాష్ట్ర మంత్రివర్గం సమావేశం
- 33 అజెండా అంశాలకు ఆమోదం
- అనంతరం మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించిన సీఎం
- పలువురు ఎమ్మెల్యేల ప్రవర్తనతీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం



అమరావతి : కొందరు ఎమ్మెల్యేలు గాడితప్పుతున్న వ్యవహారంలో ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. కొంతమంది ఎమ్మెల్యేల వ్యవహారం తలనొప్పిగా మారిందని అన్నారు. దివ్యాంగుల పింఛన్ల తొలగింపుపై వస్తున్న ఫిర్యాదులను మంత్రులు లోకేశ్ దృష్టికి తీసుకురాగా అర్హులెవ్వరూ నష్టపోకుండా చర్యలు తీసుకుందామని ఆయన అన్నారు. దస్త్రాల క్లియరెన్స్‌లో అధికారులు ముందున్నారని వారి స్థాయిలో మంత్రులు కూడా వేగం పెంచాలని సూచించారు. అమరావతిలోని సచివాలయంలో దాదాపు 3 గంటలకుపైగా జరిగిన మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు మంత్రులతో చర్చించారు. పలువురు ఎమ్మెల్యేల ప్రవర్తనతీరుపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆయా వ్యవహారాలపై ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. - మిగతా 2 లో

## ఈ నెల 25 జగన్ రాజమండ్రి పర్యటన వాయిదా



- ఈ నెల 25న రాజమండ్రిలో జరగాల్సిన వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడింది.
- వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండొచ్చని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ చెప్పారు.

రాజమండ్రి : ఈ నెల 25న రాజమండ్రిలో జరగాల్సిన వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ పర్యటన వాయిదా పడింది. వినాయక చవితి తర్వాత జగన్ పర్యటన ఉండొచ్చని ఆ పార్టీ నేత బొత్స సత్యనారాయణ చెప్పారు. రాజమండ్రిలో ఇవాళ బొత్స మీడియాతో మాట్లాడారు. పనిలోపనిగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై బొత్స ఫైర్ అయ్యారు. 'రామనామ స్మరణలా ప్రతి విషయానికి వైసీపీ, జగన్మోహన్ రెడ్డి అంటున్నారు.. - మిగతా 2 లో

# సంపాదకీయం

## ప్రత్యర్థులపై బ్రహ్మాస్త్రాలు



తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి, వరుసగా ముప్ఫైరోజులపాటు నిర్బంధంలో ఉంటే, మంత్రులను, ముఖ్యమంత్రులను, ఏకంగా ప్రధానిని సైతం పదవినుంచి తొలగించగల మహాశక్తివంతమైన మూడుబిల్లులను సభలో ప్రవేశపెడుతూ హెూంమంత్రి చేసిన వ్యాఖ్యలు, హితవులు అమితాసక్తికరంగా, ఉత్సాహభరితంగా ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో అటువంటి బిల్లుల అవసరాన్ని, కారణాలను, లక్ష్యాలను ఆయన బహుచక్కగా వివరించారు. సామాన్యప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటారని, సగటు మనిషి ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకొని ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా ఉన్నతమైన విలువలతో, ఆదర్శాలతో వ్యవహరించాల్సి ఉంటుందనీ, రేఖామాత్రంగా కూడా అనుమానానికి ఆస్కారం లేకుండా నడుచుకోవాల్సి ఉందని ఈ బిల్లులు ఆశిస్తున్నాయి. ప్రజల ఆశలకూ, ఆకాంక్షలకూ ప్రతీకలుగా, ప్రతినిధులుగా ఉంటున్నవారిమీద తీవ్రమైన నేరారోపణలు వచ్చి, వారు అరెస్టయినపక్షంలో, రాజ్యాంగపరంగా వారిమీద ప్రజలు ఉంచిన విశ్వసనీయత కోల్పోయినందున, సదరు ప్రజాప్రతినిధులు తమకు తాముగా పదవులనుంచి తప్పుకోవాలి, లేదా విధిగా తప్పించవలసి ఉంటుందని ఈ బిల్లులు ఘోషిస్తున్నాయి. రాజకీయం పాపపంకిలమూ అవినీతిమయమూ అయిపోయిన ఈ దేశంలో ఎంతో ఉన్నతమైన ఆశయాలూ లక్ష్యాలతో ప్రక్షాళనకు నడుంబిగిస్తున్న ఈ బిల్లులను విపక్షాలు మాత్రం కాదంటున్నాయి. మచ్చపడితే, జైలుకెళితే ప్రధానినే దించేస్తానని శపథం చేస్తున్న బిల్లులను చూసి విపక్ష పార్టీలు, మరీముఖ్యంగా తృణమూల్ కాంగ్రెస్ వొణికిపోతోంది. లోక్‌సభలో కాంగ్రెస్ వేణుగోపాల్ ఒకవైపు వాగ్బాణాలు సంధిస్తూంటే, తృణమూల్ ఎంపీలు బిల్లుప్రతులను చించి విసిరేశారు, హెూంమంత్రి దగ్గరకు దూసుకొస్తున్న ప్రత్యర్థులను ఏకంగా మంత్రులే వెనక్కునెట్టవలసి వచ్చింది. సదరు బిల్లులు రాజ్యాంగ వ్యతిరేకమనీ, ఫెడరల్ వ్యవస్థకు ప్రమాదకరమనీ ప్రత్యర్థులు మొత్తుకుంటున్నా, హెూంమంత్రి తాను అన్నదీ, అనుకున్నదే చేశారు. లోక్‌సభనుంచి 21 మంది, రాజ్యసభ నుంచి పదిమంది కలగలిసిన సంయుక్త పార్లమెంటరీ విచారణ సంఘానికి ఈ బిల్లులు వెడతాయి. రాజకీయాలనుంచి నేరగాళ్ళను ఏరివేసే అతి ముఖ్యమైన బిల్లులు అయినందున కాబోలు, సదరు జెపీసీకి పెద్ద సమయం కూడా ఇవ్వలేదు. నవంబరు మూడోవారంలో జరిగే శీతాకాల సమావేశాల్లోగా అది తన నివేదికను సమర్పించాల్సి ఉంది. ఈ బిల్లులు రాజకీయాల్లో నైతికతను ప్రతిష్ఠిస్తాయని బీజేపీ నేతలు అంటున్నారు. మీ ఏలుబడిలో రాజకీయమే తప్ప నైతికత ఉన్నదా అంటూ సదరు బిల్లుల దుర్వినియోగం భవిష్యత్తులో ఎన్నిరకాలుగా, ఏయే రూపాల్లో జరగవచ్చునో విపక్షనేతలు వివరిస్తున్నారు. 'ఏముందీ, ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్‌ను పిలుస్తాడు, కేసు కట్టమంటాడు, ప్రజలు జైకొట్టి ఘనంగా ఎన్నుకున్న ప్రజాప్రతినిధి కథ కూడా ముప్ఫైరోజుల్లోనే ముగిసిపోతుంది' అని రాహుల్ బిల్లుల లోగుట్టు ఇదేనంటూ ఒక్కముక్కలో తేల్చేశారు. బీజేపీ ప్రభుత్వం సద్బుద్ధితో ఈ బిల్లులను తేలేదని, విపక్షపార్టీల ప్రభుత్వాలను గవర్నర్ల ద్వారా వేధించుకుతింటున్న క్రమంలో, ఇప్పుడు తమకు గిట్టని ముఖ్యమంత్రుల మీద కేసులుకట్టి, 31వ రోజున ఆటోమేటిక్‌గా దించేసే ఎత్తుగడ ఇదని వారివాదన. ప్రధానమంత్రికీ, కేంద్రమంత్రులకు కూడా ఇవే నియమాలు వర్తిస్తున్నప్పటికీ, కేంద్రప్రభుత్వం అమ్ములపొదిలో ఉన్న ఈడీ, సీబీఐ ఇత్యాది ఏజెన్సీలేవీ వారికి వ్యతిరేకంగా వ్యవహరిస్తాయని ఎవరూ నమ్మరు. ఈ బ్రహ్మాస్త్రాలను ధరించిన కేంద్రం తనకు గిట్టని మంత్రులూ, ముఖ్యమంత్రుల పదవులను కేవలం నేరాభియోగంతో ఊడగొట్టవచ్చు. ఆదర్శవంతమైన రాజ్యంలో, సమస్త వ్యవస్థలూ స్వతంత్రంగా వ్యవహరించగలస్థితి ఉన్నప్పుడు ఇటువంటి బిల్లులను స్వాగతించవచ్చు. కానీ, స్వయంగా సర్వోన్నత న్యాయస్థానమే కేంద్రప్రభుత్వ ఏజెన్సీలను పక్షపాతంతో వ్యవహరిస్తున్నాయంటూ తప్పుబడుతూ, మనీలాండరింగ్ చట్టాల వంటివి రాజకీయంగా దుర్వినియోగమవుతున్నాయని ఆక్షేపిస్తున్న స్థితిలో, దోష నిర్ధారణ జరగకుండా విపక్షనేతలు నెలలతరబడి జైళ్ళలో మగ్గే అవకాశాలే అధికం. వర్షాకాల సమావేశాలు ముగిసిపోతున్న ఆఖరుక్షణాల్లో, ఎజెండాలో లేని ఈ బిల్లులను హడావుడిగా సభలో ప్రవేశపెట్టడం ఆశ్చర్యమే. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, ట్రంప్ వ్యాఖ్యలు, బిహార్ సర్ సహా అనేక అంశాల్లో విపక్షాలు పాలకపక్షాన్ని ఆత్మరక్షణలోకి నెట్టేసిన నేపథ్యంలో, ఈ బిల్లులు దారిమళ్ళింపు చర్యగా ఉపకరించవచ్చు.

# ఈ నెల 25 జగన్ రాజమండ్రి పర్యటన వాయిదా

మొదటిపేజీ తరువాయి - విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఎందుకు అడ్డుకోవడం లేదు.. 16 సార్లు ఢిల్లీ వెళ్లి సీఎం చంద్రబాబు ఏం సాధించారు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకునేందుకు వైసీపీ పోరాటం చేయబోతుంది.' అని బొత్స చెప్పారు. 30వ తేదీన వైజాగ్ జనసేన సమావేశంలో స్టీల్ ప్లాంట్ పై పవన్ కళ్యాణ్ ప్రకటన చేయాలని బొత్స డిమాండ్ చేశారు. 'కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఢిల్లీలో కూర్చుని ఏం చేస్తున్నాడు? ప్రధాని యోగ డే వల్ల విశాఖకు ఏమీ ఉపయోగం జరగలేదు. పవన్ కళ్యాణ్ సీజ్ ద షిప్ ఏమయ్యింది? రేషన్ బియ్యం మాఫియా గత ఐదు సంవత్సరాలలో అరకొరగా జరిగితే ఇప్పుడు పదిరెట్లు పెరిగింది. వైజాగ్ లో ఈ మధ్య కాలంలో మూడు సార్లు డ్రగ్స్ పట్టుబడ్డాయి.' అని బొత్స అన్నారు. సీఎం చంద్రబాబు సింగపూర్ లో పెట్టుబడులు సాధన కోసం కాదు.. పెట్టుబడులు పెట్టుకోడానికి వెళ్లారంటూ బొత్స ఆరోపించారు. పీ4 విధానంలో చంద్రబాబు వైఖరి ట్రంప్ తరహాలో ఉందని బొత్స అన్నారు. ఏపీకి మూడు రాజధానులు సున్నితమైన అంశం అని, మా పార్టీలో మూడు రాజధానులపై చర్చించుకుని నిర్ణయం తీసుకోవాల్సి ఉందని ఆయన అన్నారు. పర్యవేక్షణ లేకపోవడం, ప్రజల పట్ల బాధ్యతరాహిత్యం కారణంగా కూటమి ప్రభుత్వం 16 నెలలుగా వైఫల్యం చెందిందని బొత్స చెప్పుకొచ్చారు.

# జీఎస్టీలో రెండు శ్లాబులు

## కేంద్రం ప్రతిపాదనకు మంత్రుల బృందం ఆమోదం




మొదటిపేజీ తరువాయి - 40శాతం పన్ను అంశం కూడా కేంద్రం ప్రతిపాదనల్లో ఉన్నట్లు ఉత్తరప్రదేశ్ ఆర్థికమంత్రి సురేష్‌కుమార్ ఖన్నా తెలిపారు. 12శాతం స్లాబ్‌లోని వస్తువులను 5శాతం పరిధిలోకి, 28శాతం పరిధిలోకి వస్తువులను 18శాతం స్లాబ్‌లోకి తెచ్చే అవకాశం ఉంది. కార్లు, హానీకారక ఉత్పత్తులతో పాటు అల్ట్రా లగ్జరీ వస్తువులపై ప్రస్తుత పన్ను రేటు కొనసాగించేందుకు తమ రాష్ట్రం 40 శాతం జీఎస్టీ రేటుపై లెవీని ప్రతిపాదించిందని బంగాల్ ఆర్థిక మంత్రి చంద్రిమా భట్టాచార్య చెప్పారు. అయితే, ఈ కొత్త జీఎస్టీ శ్లాబ్‌ల అమలు తర్వాత కేంద్రం, రాష్ట్రాలకు కలిగే ఆదాయ నష్టంపై కేంద్రం చేసిన ప్రతిపాదనల్లో ప్రస్తావించలేదని ఆమె తెలిపారు. జీవోఎంలో ఉత్తర్‌ప్రదేశ్, రాజస్థాన్, బంగాల్, కర్ణాటక, కేరళ రాష్ట్రాల మంత్రులు సభ్యులుగా ఉన్నారు. తాజాగా సవరించిన విధానాన్ని జీఎస్టీ మండలి కూడా ఆమోదిస్తే, ప్రస్తుతం 12శాతం శ్లాబ్‌లో ఉన్న 99శాతం వస్తువులు, 5శాతం పన్ను శ్రేణిలోకి వెళ్లనున్నాయి. అదే విధంగా ప్రస్తుతం 28శాతం పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90శాతం ఇకపై 18శాతం పన్ను రేటుకు తగ్గనున్నాయి. ఈ కొత్త విధానంతో బీమా, జౌళి, పునరుత్పాదక విద్యుత్తు, ఆటోమోటివ్, ఎరువులు, హస్తకళలు, వ్యవసాయం, వైద్య రంగాలకు లాభం చేకూరనుంది.

# కడప జిల్లాలో 250 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు

మొదటి పేజి తరువాయి

30కిపైగా అంశాలకు ఆమోదం: మంత్రివర్గ సమావేశంలో 30కిపైగా అజెండా అంశాలకు ఆమోదం దక్కింది. వచ్చే వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టే 3 ముసాయిదా బిల్లులకు ఆమోదం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ-4.0పై చర్చించారు. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేందుకు సంబంధించిన నాలా చట్ట సవరణలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నాలా పన్ను 4 శాతంలో స్థానిక సంస్థలకు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలకు ఎంత ఇవ్వాలి అనే అంశాన్ని మంత్రి మనోహర్ ప్రస్తావనకు తెచ్చారు. 70 శాతం స్థానిక సంస్థలకు, 30 శాతం అథారిటీలకు ఇవ్వాలన్న ఆదేశాలు ఉన్నాయని గుర్తుచేశారు. పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు మంత్రివర్గ ఆమోదం లభించింది. 51వ సీఆర్?డీఏ అథారిటీ సమావేశం ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అమరావతి పరిధిలోని 29 గ్రామాల్లో 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపారు. సీఆర్?డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపుల సమీక్షకు, మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వివిధ ప్యాకేజీల పనులకు సంబంధించి ఎల్?-1 బిడ్డర్లుగా ఉన్నవారికి సీఆర్?డీఏ పరిధిలో పనులు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. పర్యాటక ప్రాజెక్టులకు ప్రభుత్వ భూముల కేటాయింపు కోసం రూపొందించిన మార్గదర్శకాలపై చర్చించారు. కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరులో తోట వెంకటాచలం పుష్కర లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ప్రధాన కాలువ అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. చింతూరులోని 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను అల్లూరి సీతారామరాజు జిల్లా 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అభివృద్ధి చేయడంతోపాటు 56 కొత్త పోస్టుల మంజూరు ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. అంతర్జాతీయ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ ఎస్? మైనేనికి స్పోర్ట్స్ కోటా కింద డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు శ్రీకాకుళంలో వివిధ క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటుకు ఆమోదం దక్కింది. 2778 పోస్టుల భర్తీకి ఆమోదం: అధికారిక భాషా కమిషన్ పేరును 'మండలి వెంకటకృష్ణారావు అధికారిక భాషా కమిషన్'గా మార్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఎడ్యుకేషన్ డేటా ప్రాసెసింగ్ సెక్రటరీ స్థాయిని సంక్షేమ అభివృద్ధి కార్యదర్శిగా మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు సంబంధించి ఏపీజీఎస్?డబ్ల్యూఎస్?చట్టం-2023కు అవసరమైన సవరణలపై కేబినెట్ సమావేశంలో చర్చించారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో డిప్యుటేషన్, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన 2778 పోస్టుల భర్తీకి ఆమోదం తెలిపారు. 1785 గ్రామ, వార్డు సెక్రటేరియట్ ఫంక్షనరీలను సముచితంగా మార్చేందుకు 993 కొత్త పోస్టుల మంజూరుకు నిర్ణయం తీసుకున్నారు. మద్యం ప్రాథమిక ధరలు, విదేశీ మద్యం బ్రాండ్లకు టెండర్ కమిటీ సిఫార్సులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆంధ్రప్రదేశ్ యాచక నిరోధక చట్ట సవరణ ముసాయిదా బిల్లుపై కేబినెట్ భేటీలో చర్చించారు. మా లక్ష్మి ఇన్‌ఫ్రా వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి 100 శాతం ఓనర్‌షిప్‌ను అఖిషియా హెూటల్స్ అండ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదం లభించింది. గుంటూరులోని టీడీపీ కార్యాలయానికి ఉన్న 2954 చదరపు గజాల మున్సిపల్ భూమి లీజు కాలపరిమితిని 33 సంవత్సరాల నుంచి 99 ఏళ్లకు పెంచుతూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# కాళేశ్వరం నివేదిక.. హై కోర్టులో వాడివేడిగా వాదనలు

మొదటి పేజి తరువాయి

రాజకీయ వ్యూహంతోనే జస్టిస్ ఘోష్ కమిషన్ నియామకం జరిగిందని వెల్లడించారు. నిబంధనలకు విరుద్ధంగా కమిషన్ నివేదిక రూపొందించిందని వివరించారు. దురదృష్టవశాత్తూ వివిధ కారణాలతో మేడిగడ్డ బ్యారేజ్ ఒక పిల్లర్ కుంగిందని.. వర్షాకాలంలో అకాల వర్షాలు కారణంగా కూలిందని తెలిపారు. కుంగిపోవడానికి డిజైనింగ్ కానీ ఇంజనీరింగ్‌తో ఎలాంటి సంబంధం లేదని పిటిషనర్ల తరుపు న్యాయవాది సుందరం స్పష్టం చేశారు. నివేదిక కాపీలను తమకు అందజేయకుండా మీడియాకు అందజేయడంలో దురుద్దేశం ఉందని సుందరం చెప్పుకొచ్చారు. సాధారణ ప్రజల్లో తమ పరువును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారని సుందరం తెలిపారు.

### నోటీసులు సరిగా ఇవ్వలేదు..కేసీఆర్ తరపు న్యాయవాది సుందరం

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని న్యాయవాది సుందరం తెలిపారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదని వాదించారు. నివేదికను కూడా కేసీఆర్, హరీష్‌రావుకు అందించలేదని న్యాయవాది సుందరం వెల్లడించారు. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని సుందరం తెలిపారు. రాజకీయంగా నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని అన్నారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని తెలిపారు. పిటిషనర్లు కేసీఆర్, హరీష్‌రావు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిపై హై కోర్టు ప్రశ్నల వర్షం..

అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయట పెట్టారని ప్రభుత్వాన్నిహైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి జర్నలిస్టుకు 60 పేజీల నివేదిక అందజేశారని సుందరం తెలిపారు. న్యాయస్థానానికి సమర్పించిన కాపీలు సరిగ్గా కనిపించడం లేదని హైకోర్టు అభిప్రాయపడింది. నివేదిక కాపీలు సరిగ్గా కనిపించేలా ఇస్తే తర్వాత విచారణ చేస్తామని తెలిపింది. కేసు ప్రాధాన్యత దృష్ట్యా ఈరోజే విచారణ కొనసాగించాలని కేసీఆర్ తరుపు న్యాయవాది సుందరం కోరారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక అధికారికంగా విడుదల చేశారా అని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని హైకోర్టు మూడు ప్రశ్నలు వేసింది. నివేదిక కాపీను పబ్లిక్ డొమైన్‌లో పెట్టారా..? పిటిషనర్లకు 8బీ కింద నోటీసులు ఇచ్చారా లేదా..? కమిషన్ నివేదిక ప్రస్తుత పరిస్థితి ఏంటి..? అని హైకోర్టు ప్రశ్నించింది. తాము ఇచ్చిన నోటీస్ 8బీ నోటీస్ అని న్యాయస్థానానికి అడ్వకేట్ జనరల్ తెతెలిపారు. సెక్షన్ మెన్షన్ చేయనంత మాత్రానా అది 8 బీ నోటీస్ కాదంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించాల్సిందేనని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి పట్టుబట్టారు. కిరణ్‌భేడీ కేస్‌కి ఈ కేస్‌కు తేడాలు ఉన్నాయని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

### కాళేశ్వరం రిపోర్టును పబ్లిక్ డొమెన్‌లో పెట్టలేదు.. ఏజీ క్లారిటీ..

కాళేశ్వరం రిపోర్టును తాము ఎక్కడ పబ్లిక్ డొమెన్‌లో పెట్టలేదని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. అసెంబ్లీలో చర్చించాకే పబ్లిక్ డొమైన్‌లో పెడతామని స్పష్టం చేశారు. కౌంటర్‌లో మరిన్ని వివరాలు పొందపరుస్తామని వివరించారు. ఈ స్టేజిలో ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయొద్దని హైకోర్టును ఏజీ కోరారు. అసెంబ్లీలో ఈ నివేదికపై చర్చించాక తదుపరి విచారణ చేపట్టాలని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి కోరారు. సెక్షన్ 8బీ కింద కాకుండా ఏ సెక్షన్ కింద నోటీసులిచ్చారా అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కమిషన్ నివేదిక ప్రస్తుతం ఏ దశలో ఉందని ఏజీని హైకోర్టు అడిగింది. ప్రజాధనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ కమిషన్‌ను ప్రభుత్వం వేసిందని ఏజీ తెలిపారు. కమిషన్ నివేదికను కేబినెట్ సులభంగా అర్థం చేసుకునేలా 60పేజీల నివేదిక రూపొందించారని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

### అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు..ఏజీ సుదర్శన్ రెడ్డి

60పేజీల నివేదిక ఆధారంగా ఘోష్ కమిషన్ నివేదికను కేబినెట్ ఆమోదించిందని అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందని ఏజీ వివరించారు. అసెంబ్లీలో చర్చించే వరకు ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టవద్దని ఏజీ సూచించారు. ఈ పిటీషన్లపై కౌంటర్ దాఖలు చేయడానికి సమయం కావాలని ఏజీ కోరారు. సెక్షన్ 8బీ కింద నోటీసులు ఇవ్వలేదని పిటీషనర్లు తప్పుపట్టడం చెల్లదని ఏజీ పేర్కొన్నారు. ఏజీని మరోసారి హైకోర్టు ప్రశ్నించింది. కాళేశ్వరం కమిషన్ నివేదికను ఎప్పుడు అసెంబ్లీలో పెడతారు..? అని అడిగింది. ఈ నివేదికపై చర్యలు తీసుకున్నాక అసెంబ్లీలో పెడతారా..?అని ప్రశ్నించింది. అసెంబ్లీలో పెట్టాక నివేదికపై చర్యలు తీసుకుంటారా..? అని నిలదీసింది. రేపు లేదా సోమవారం సమాచారం తెలుసుకుంటానని ఏజీ తెలిపారు. అయితే ఈ విచారణ రేపటికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# పార్లమెంట్ నిరవధిక వాయిదా ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం

మొదటి పేజి తరువాయి

ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం

లోక్‌సభ వర్షాకాల సమావేశాల ముగింపు సందర్భంగా నినాదాలు, తగువులు, ప్లకార్డులు ప్రదర్శించడం వంటివి పార్లమెంట్ గౌరవానికి విఘాతం కలిగిస్తున్నాయని స్పీకర్ ఓం బిర్లా విచారం వ్యక్తం చేశారు. సభ్యులంతా మర్యాద, శాంతి, గౌరవం పాటించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తన పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలకు పదే పదే అంతరాయం కలిగించారని విచారం వ్యక్తం చేశారు. దాదాపు నెల రోజుల పాటు జరిగిన ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదని, దీనిపై అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

**ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం**

మరోవైపు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. బుధవారం లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందగా గురువారం రాజ్యసభలో ఆమోదం లభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ రాజ్యసభలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025ను ప్రవేశపెట్టారు. విపక్ష సభ్యుల నిరసనల మధ్య ఎటువంటి చర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం లభిస్తే బిల్లు చట్టరూపం దాల్చనుంది.

**కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం**

జులై 21 నుంచి ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సిందూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా, కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు సభ మొదలైన నాటి నుంచి రోజూ కార్యకలాపాలకు అంతరాయం కలిగించాయి. మరోవైపు ప్రతిపక్షాల నిరసనల మధ్యే కేంద్రం 14 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా అందులో 12 బిల్లులకు ఆమోదం తెలిపింది.

# 18 వేల కోట్ల ప్రాజెక్టులను ప్రారంభించనున్న ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి - వైశాలి, కోధర్మల మధ్య తిరిగే బుద్ధిస్ట్ సర్క్యూట్ ట్రైన్‌ను మోదీ ప్రారంభిస్తారు. అంతేకాకుండా ఎన్‌హెచ్ 31పై 8.15 కిలోమీటర్ల పొడవైన ఆంటా - సిమారియా బ్రిడ్జిని, గంగానదిపై 1.86 కిలోమీటర్ల ఆరు లైన్ల బ్రిడ్జిని కూడా ఆయన ప్రారంభిస్తారు. గంగానదిపై ఆరు లైన్ల బ్రిడ్జి కారణంగా మొకామా నుంచి బెగుసరాయ్‌కి డైరెక్ట్ కనెక్టివిటీ ఏర్పడనుంది. ఈ బ్రిడ్జీల నిర్మాణం కోసం ప్రభుత్వం ఏకంగా 13వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు బీహార్ ప్రభుత్వం చెబుతోంది.'ఈ బ్రిడ్జి కారణంగా ఆ ఏరియాల్లో ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుంది. ఉత్తర బీహార్ అభివృద్ధి చెందుతుంది. ఇక్కడి వారు ముడి సరుకుల కోసం ఇతర అవసరాల కోసం జార?ండ్, దక్షిణ బీహార్ మీద ఎక్కువగా ఆధారపడుతున్నారు. వారికి చాలా మేలు జరుగుతుంది' అని ఓ ప్రకటనలో ప్రభుత్వం తెలిపింది. ఇక, పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా నిర్మితమైన మెట్రో ట్రైన్ సర్వీసులను ప్రధాని మోదీ ప్రారంభిస్తారు. రేపు (ఆగస్టు 22)వ తేదీన మధ్యాహ్నం 4.15 గంటలకు మెట్రో సర్వీసును ప్రారంభిస్తారు. అంతేకాదు.. జెస్సోర్ రోడ్ నుంచి జై హింద్ భీమన్బందర్ (ఎయిర్ పోర్టు)వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తారు.

# రాహుల్ గాంధీ డ్రైవర్ పై ఎఫ్ఐఆర్ నమోదు

## కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధం



మొదటిపేజీ తరువాయి - ఢిల్లీ : బీహార్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటర్ అధికార్ యాత్ర'లో ఓ అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఆయన కాన్వాయ్‌లోని వాహనం తగిలి ఓ పోలీసు కానిస్టేబుల్ గాయపడగా, ఆ వాహన డ్రైవర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే, ప్రమాదం జరిగిన వెంటనే రాహుల్ గాంధీ తన వాహనాన్ని ఆపి, గాయపడిన పోలీసుకి సహాయం చేశారు. ఈ ఘటన రాజకీయంగానూ కాక రేపింది. వివరాల్లోకి వెళితే, నవాడా జిల్లాలోని భగత్ సింగ్ చౌక్ వద్ద రాహుల్ గాంధీ యాత్ర కొనసాగుతుండగా... ఈ క్రమంలో భద్రతా విధుల్లో ఉన్న ఓ కానిస్టేబుల్ అదుపుతప్పి కాన్వాయ్‌లోని వాహనం ముందు పడిపోయారు. దీంతో ఆ వాహనం ఆయన కాలిపై నుంచి వెళ్లడంతో గాయాలయ్యాయి. ఈ విషయంపై నవాడా ఎస్పీ అభినవ్ ధీమన్ స్పందిస్తూ, "డ్రైవర్‌పై కేసు నమోదు చేశాం. పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తాం" అని తెలిపారు. ఈ ఘటనపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ఓ వీడియోను పోస్ట్ చేస్తూ, "రాహుల్ గాంధీ కారు ఓ పోలీసును తీవ్రంగా గాయపరిచింది. కనీసం ఆగి చూడకుండా ఆయన వెళ్లిపోయారు" అని తీవ్ర విమర్శలు చేశారు. అయితే, ఆ తర్వాత వెలుగులోకి వచ్చిన మరో వీడియోలో వాస్తవ పరిస్థితి భిన్నంగా కనిపించింది. ప్రమాదం జరిగిన వెంటనే రాహుల్ గాంధీ తన వాహనాన్ని నిలిపివేశారు. కిందపడిన కానిస్టేబుల్ వద్దకు వెళ్లి, ఆయన్ను పైకి లేపి తన జీపులోకి ఎక్కించుకున్నారు. ఆయనకు మంచినీళ్లు అందించి, ఓదార్చిన తర్వాతే తన యాత్రను కొనసాగించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, బీజేపీ విమర్శలకు కాంగ్రెస్ వర్గాలు కౌంటర్ ఇస్తున్నాయి. ఈ ఘటన ఇప్పుడు కాంగ్రెస్, బీజేపీ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది.

# ట్రాన్స్‌జెండర్లకు సర్కార్ బంపర్ ఆఫర్

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విజయవంతంగా సేవలందిస్తున్న ట్రాన్స్‌జెండర్లను ఇప్పుడు జీహెచ్‌ఎంసీ , ఆర్టీసీ హెచ్‌ఎండీఏ లలో సెక్యూరిటీ విధుల్లో నియమించాలని నిర్ణయం తీసుకుంది.

### ఈ ఫొటోను ఫ్రేమ్ కట్టించుకుని ఊరేగు రేవంత్‌పై సెన్సేషనల్ ట్వీట్

అలాగే దశలవారీగా ఐటీ కంపెనీల్లో సెక్యూరిటీ విధుల్లోకి తీసుకునేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది. ట్రాన్స్‌జెండర్ల నైపుణ్యాలు, విద్యార్హతల ఆధారంగా శిక్షణ అందించి, ఉపాధి అవకాశాలను కల్పించనున్నారు. ప్రస్తుతం జీహెచ్‌ఎంసీలో 25, ఆర్టీసీలో 20 ఉద్యోగాలను ట్రాన్స్‌జెండర్ల కోసం గుర్తించారు. ముఖ్యమంత్రి ఆమోదం తర్వాత ఈ పథకం వెంటనే అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

### నంబాళ్ల కేశవరావుకు బ్రెజిల్ లో నివాళి

ట్రాన్స్‌జెండర్లకు ఆర్థిక స్థిరత్వం కల్పించడంతో పాటు సమాజంలో గౌరవప్రదమైన ఉపాధిని అందించడమే ప్రభుత్వం లక్ష్యం అని అధికారులు పేర్కొన్నారు. కాగా ట్రాన్స్‌జెండర్ల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న ఆ చర్యలపై కమ్యూనిటీకి చెందిన పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేటీఆర్‌కు మంత్రులు స్ట్రాంగ్ కౌంటర్..



మొదటిపేజీ తరువాయి - థర్డ్ గ్రేడ్ అంటే కేటీఆర్ చేసిన అవినీతినా..? ఆయన అహంకారమా? అనేది చెప్పాలన్నారు. థర్డ్ గ్రేడ్ అంటే తమ ముఖ్యమంత్రినా? ప్రభుత్వమా? అంటూ కేటీఆర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కేటీఆర్ ది డర్టీ మైండ్ అని.. ఫ్రస్టేష న్‌లో మాట్లాడు తున్నారని విమర్శించారు. కేటీఆర్‌కు ఇంట్లో పంచాయితీ తట్టుకోలేక డైవర్ట్ చేయడం కోసం పిచ్చి పిచ్చి కామెంట్స్ చేస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. కేటీఆర్‌ను సొంత చెల్లినే వ్యతిరేకిస్తోందని.. దాంతో ఆయన మైండ్ కరాబైందని ఎద్దేవా చేశారామె. బీఆర్ఎస్-బీజేపీ రాజకీయం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. హెలికాప్టర్ వేసుకుని థర్డ్ ఫ్రంట్ అని తిరిగారని ఎద్దేవా చేశారు. కేటీఆర్ దృష్టిలో ఫస్ట్ గ్రేడ్ అంటే ఏంటో? థర్డ్ గ్రేడ్ ఏంటో చెప్పాలన్నారు. కేటీఆర్ ముందు కవిత చేస్తున్న ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సమాధానం చెప్పాలని చురకలంటించారు మంత్రి సీతక్క. ఇదే సమయంలో కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్.. కేటీఆర్‌పై ఓ రేంజ్‌లో ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పార్టీ బండారం సెప్టెంబర్ 9న బయట పడుతుందన్నారు. బీజేపీతో బీఆర్ఎస్ దోస్తానా ఉందో లేదో ఆ రోజు తెలిపోతుందని వ్యాఖ్యానించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తెలుగు బిడ్డకు మద్దతుగా నిలబడతావా? లేదా? అని కేటీఆర్‌ను మంత్రి పొన్నం ప్రశ్నించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే కారణం అని మంత్రి ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ కృత్రిమ డ్రామాలు చేస్తున్నాయని విమర్శించారు. యూరియా ఇచ్చేది రాష్ట్రమా? కేంద్రమా? కేటీఆర్ చెప్పాలన్నారు. యూరియా ఎవరిస్తారో వారికే మద్దతు అంటే అర్థం ఏంటి? అని కేటీఆర్‌ను మంత్రి పొన్నం ప్రశ్నించారు. బీఆర్ఎస్.. బీజేపీ అభ్యర్థికే మద్దతు ఇస్తుందని కేటీఆర్ కామెంట్స్‌ను బట్టి అర్థం చేసుకోవాల్సి వస్తోందన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ( ఎన్జీవో)గజ్వేల్ పట్టణ అధ్యక్షులుగా శ్రీనివాస్ చారి నియామకం



**నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ( ఎన్జీవో)** సిద్దిపేట జిల్లా, గజ్వేల్ పట్టణ అధ్యక్షులుగా తంగిళ్ళపల్లి శ్రీనివాస్ చారి నియామకమయ్యారు అని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా గజ్వేల్ పట్టణ నూతన అధ్యక్షులుగా నియమితులైన తంగేళ్లపల్లి శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యల హక్కుల పరిష్కారం దిశగా, రాజ్యాంగానికి లో బడి ఎన్ హెచ్ ఆర్ ఎన్జీవో బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు, నాకు పట్టణ అధ్యక్ష పదవి బాధ్యతలు ఇచ్చిన, నేషనల్ చైర్మన్ ఐలేని శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షుడు నక్క గంగారాం, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పెందోట భూశంకరాచారి, ధన్యవాదాలు తెలిపారు

# ఊరేగింపుగా సాగిన మారెమ్మ తల్లి విగ్రహం





**నర్సంపేట తెలంగాణ సేన :** స్థానిక నర్సంపేట పట్టణం లో ద్వారక పేట గ్రామం యందు నూతన మారెమ్మ తల్లి ఆలయం దాతలు మోతే తిరుపతిరెడ్డి అరుణాదేవి లా ఆధ్వర్యంలో గతంలో ఆలయం నిర్మించగా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన చేయు నిమిత్తం ఈరోజు మోతే వంశస్తుల అమ్మవారు మారెమ్మ తల్లి విగ్రహాన్ని భాజా భజంత్రీల సందడిలో మోతే వారి ఇంటింటా అమ్మవారికి ఘనంగా మంగళహారతులతో స్వాగతం పలుకుతూ టెంకాయలు సమర్పించగా ఆలయానికి చేరుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మోతె తిరుపతి మాట్లాడుతూ గత వంద సంవత్సరాల క్రితం మోతే వంశస్థులు చే నిర్మించబడిన ఆలయం ద్వారక పేట గ్రామ అభివృద్ధిలో అమ్మవారి ఆశీస్సులు ఉన్నవి అని నమ్ముతూ శిథిలవస్తులో ఉన్న ఆలయాన్ని నూతన ఆలయ అభివృద్ధి చేయగా దాతలుగా వచ్చిన వారిని అభినందిస్తూ అమ్మవారి దీవెనలు పంచభూతాల దీవెనలతో భూ ప్రపంచం పాడి పంటలు అభివృద్ధి తో ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలని భావిస్తూ ఆలయ పూజారి బందెల రామస్వామి పూజ నిర్వహణలో విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకోవాలని కోరారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న వారు మోతే సంపత్ రెడ్డి మోతే నరేందర్ రెడ్డి మోతే రాజశేఖర్ రెడ్డి మోతే వేణు ప్రసాద్ రెడ్డి తదితరులు కుటుంబ సభ్యులుగా పాల్గొన్నారు

# ప్రాథమిక , జిల్లా పరిషత్ పాఠశాలలను సందర్శించిన స్థానిక ఎస్సై ఈ రాజ్ కుమార్



**కొత్తగూడ తెలంగాణ సేన :** మండలం లోని పోగుళ్లపల్లి ప్రాథమిక పాఠశాల మరియు జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్ ను సందర్శించిన స్థానిక కొత్తగూడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఇ రాజ్ కుమార్.. విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది రానున్న పదవ తరగతి పరీక్షలు క్రీడల వల్ల ఉపయోగాలు తెలియజేశారు.విద్యార్థిని విద్యార్థులు అధికంగా మొబైల్ ఫోన్లను వాడరాదు యువత డ్రగ్స్ గంజాయి గుట్కా మద్యపానానికి బానిసై బంగారు భవిష్యత్తును తల్లిదండ్రుల ఆశయాలను అంతం చేస్తున్నారు ఫోక్సొ చట్టం గురించి వివరించి తెలియజేశారు

# కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్లనే తెలంగాణలో యూరియా కొరత

వేముల గోపీనాథ్

యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి



**నల్గొండ జిల్లా 21,తెలంగాణ సేన:** తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఇవ్వకుండా కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ తెలిపారు.గురువారం ఆయన శాలిగౌరారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడడం లేదా ..?? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ధర్నా,ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. వెంటనే తెలంగాణకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం చూడాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



**సిద్దిపేట** జిల్లా గజ్వేల్ లో గురువారం తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్,వివిధ ప్రాంతాల ప్రముఖులు తలకొక్కుల లక్ష్మణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, 79వ జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తలకొక్కుల లక్ష్మణ్ కుమారులు దుర్గాప్రసాద్, మధు సూధన్ మాట్లాడుతూ మా తండ్రి తలకొక్కుల లక్ష్మణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ, నిరుపేదలకు సేవ చేయాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన తలకుక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు లక్ష్మణ్ కు అండగా ఉంటూ మరిన్ని సేవలు చేయడం జరుగుతుందని, సేవ చేయడంలో తృప్తి ఉంటుందని మా తండ్రి తలకొక్కుల లక్ష్మణ్ కు, ముక్కోటి దేవతల తో పాటు మీ అందరి దీవెనలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని ఆ బంగారు మైసమ్మ తల్లిని వేడుకోవడం జరిగిందని అన్నారు, తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎంతోమందికి బుక్ మెటీరియల్స్ అందజేస్తూ, బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమాలను ముమ్ముందు అలాగే కొనసాగిస్తామని,సేవలు విస్తృత పరుస్తామని అన్నారు

# తెలంగాణ-మార్వాడి గొడవ ప్రచారం లో వాస్తవం లేదు

## బాధితుడు టక్కర బస్తీ సాయి వెల్లడి

## ఎస్.కే. జ్యువెలరీ యజమాని పై పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు





**సికింద్రాబాద్ తెలంగాణ సేన:** గత వారం రోజుల క్రితం సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో చోటుచేసుకున్న గొడవ రాష్ట్రవ్యాప్తంగా సంచలంగా మారింది. ఈ ఘటనను సోషల్ మీడియాలో తెలంగాణ%-%మార్వాడి మధ్య ఘర్షణగా ప్రచారం చేయడంతో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. "గో మార్వాడి" అనే నినాదం కూడా వైరల్ కావడంతో వివాదం రగిలింది. ఈ గొడవలో బాధితుడైన టక్కర బస్తీ సాయి ఈరోజు మీడియా సమావేశం నిర్వహించారు. ఆయన వివరాల ప్రకారం, బైక్ పార్కింగ్ సమస్య పై ఎస్.కే. జ్యువెలరీ యజమాని అల్లుడు మా మధ్య లో మాటా మాటా పెరిగి గొడవకు దారి తీసింది అని తెలిపారు. ఆ సమయంలోఅతను నా పై చేయి చేసుకోవడంతో పాటు కులం ప్రస్తావన తో దూషించాడని ఆరోపించారు. తర్వాత తన స్నేహితులతో కలిసి జ్యువెలరీ యజమాని వద్ద చర్చించడానికి వెళ్లగా, ఆయన డబ్బు అహంకారంతో దాడికి దిగాడని బాధితుడు సాయి తెలిపారు. ఈ ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తెలంగాణ%-%మార్వాడి ఘర్షణగా ప్రచారం జరగడం బాధాకరమని, ఇది పూర్తిగా వ్యక్తిగత స్థాయి గొడవ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు."మా మధ్య ఎన్నో సంవత్సరాలుగా మంచి సంబంధాలు ఉన్నాయి. ఇది తెలంగాణ-మార్వాడి మధ్య గొడవ కాదని, వ్యక్తిగత విభేదమే" అని సాయి పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న "మార్వాడి గో బ్యాక్" నినాదంతో తమకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంచేశారు.మరో వైపు మార్వాడి సంఘ నాయకులు కూడా స్పందిస్తూ, "ఇది కేవలం బైక్ పార్కింగ్ సమయంలో జరిగిన చిన్న గొడవ మాత్రమే అని అన్నారు. తెలంగాణ-మార్వాడి ఘర్షణ కాదు" అని తెలిపారు. సాయి తరఫున కూడా వారు ఉండి, ఎస్.కే. జ్యువెలరీ యజమాని అతని అల్లుడు పై స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు పెట్టడానికి సహకరిస్తున్నట్లు వెల్లడించారు. "ఈ ఘటనను సామాజిక వివాదంగా మలచడం సరైంది కాదు అని తెలిపారు. ఇది తెలంగాణ-మార్వాడి మధ్య గొడవ కాదు" అని బాధితుడు సాయి మరియు మార్వాడి సంఘ నాయకులు మీడియా సమక్షంలో పునరుద్ఘాటించారు.

# హెచ్.ఆర్. మోహన్ ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ లేదా ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం విజ్ఞప్తి




**నాచారం, తెలంగాణ సేన న్యూస్:**నాచారంలోని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్రుల శ్రీహరి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ముత్యాల జంగయ్య, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు దాసరి మమత, రాష్ట్ర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం తరఫున ముఖ్యమంత్రి గారికి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ప్రధాన విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ విజ్ఞప్తి ఏమిటంటే %-% ప్రస్తుతం టిపిసిసి, ఎస్సి సెల్ రాష్ట్ర కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న హెచ్.ఆర్. మోహన్ ని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌గా లేదా ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా నియమించాలి అని. హెచ్.ఆర్. మోహన్ కృషి మరియు సేవలు: దాదాపు 20 సంవత్సరాలుగా యన్‌యస్‌యు యూత్ కాంగ్రెస్, పిసిసి స్థాయిలో అఖండమైన నిబద్ధతతో పార్టీ కోసం పనిచేస్తున్నారు. దళిత సమాజానికి అహర్నిశలు అండగా నిలిచి, దళిత హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు నడిపించారు. కష్టాల్లో ఉన్న దళిత కుటుంబాలకు అండగా ఉండి, వారికి చైతన్యం కలిగించే కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సిద్ధాంతాల ఆధారంగా సమానత్వ సమాజం నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం కలిగి, పార్టీ విలువలు, అంబేద్కర్ ఆలోచనలను కలగలిపి సమాజ కోసం కృషి చేశారు. ఈ నేపథ్యంలో, దళితుల సంక్షేమానికి నిరంతరం పాటుపడిన, కష్టనష్టాలు భరిస్తూ ప్రజల మధ్య నిరాడంబరంగా పనిచేసిన వ్యక్తి హెచ్.ఆర్. మోహన్ గారికి రాష్ట్ర ప్రభుత్వంలో కీలక బాధ్యతలు ఇవ్వడం న్యాయమైన నిర్ణయం అవుతుంది అని తెలంగాణ అంబేద్కర్ సంఘం అభిప్రాయపడుతోంది.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో కొరత లేకుండా సరిపడా యూరియాను సరఫరా చేయాలి.




**తెలంగాణ సేన న్యూస్:**దరాష్ట్రంలో ఖరీఫ్ సీజన్లో దాదాపు కోటి ఎకరాలకు పైగా అన్ని పంటలు సాగు చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా రైతులు యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వ్యవసాయ పనులు పక్కనపెట్టి రోజుల తరబడి ఎరువుల దుకాణాల దగ్గర లైన్లు కట్టి పడికాపులు కాచి నిలబడ్డ యూరియా దొరకడం లేదు. ఫర్టిలైజర్ యజమానులు కృత్రిమ కొరతను వ్యాపారస్తులు సృష్టిస్తున్నారు. రైతుల పసి పాపలకు బుక్క పాలు, బుక్కెడు బువ్వ లేకున్నా భరిస్తాడు కానీ సరైన టైంలో పంటకు ఎరువులు వేయలేదని వేదనకు గురి అవుతుంటాడు. (ఒక రైతు నాకూ కలిసి చెప్పిన బాధను వెలిబుచ్చాను) ఒక రైతుకు యూరియా బస్తా 270 రూపాయలు ఉంటే గుళికలు తదితర పనికిరానివి కలిపి ఇచ్చి ఒక్క బస్తాకు 500 రూపాయలను దోపిడి చేస్తున్నారు. ఈ రకంగా రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఫర్టిలైజర్ షాప్ యజమానులు రైతాంగాన్ని తీవ్రమైన దోపిడి చేస్తున్నారు. పంటలకు యూరియాను అదునుకు చల్లక పోతే పంటల దిగుబడి తగ్గి రైతులకు తీవ్రంగా నష్టం జరుగుతుంది.

ఎరువుల వ్యాపారస్తులు పంటలకు యూరియాను అధికంగా వేయడం వల్ల మనుషులకు వివిధ రకాల రోగాలు వస్తాయని ఫర్టిలైజర్ యజమానులు దుష్ప్రచారం చేస్తున్నారు. ఎరువులకు బదులు నానో (నీళ్ల మందు) పిచికారి చేయాలని చెప్తున్నారు. మరోపక్క ఎరువుల షాపుల యజమానులు ఎక్కువ రూపాయలు ఇస్తే యూరియాను ఇస్తామని చెప్పి బస్తాకు 350 నుండి 400 రూపాయల వసూలు చేస్తున్నారు

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి ఎంత యూరియా కావాలో అంత యూరియాను రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలి కానీ కేవలం సగం యూరియానే పంపించి ఈ యూరియానే సరిచేయాలని చెప్పడం కేంద్ర ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాము. వెంటనే పంటలకు సరిపడ యూరియా ను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి పంపించాలని డిమాండ్ చేస్తున్నాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్యలో రైతులు యురియా కొరకు రైతులు తీవ్రంగా నలిగిపోతున్నారు కనుక వెంటనే రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా రైతులు అడిగినంత యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# తెలంగాణలో యూరియా కొరత.. రైతు కన్నీళ్లు, రాజకీయ పంతాలు




**నిర్మల్:ఆగష్టు 21:తెలంగాణ సేన న్యూస్:**

?తెలంగాణ రాష్ట్రంలో రైతులు ప్రస్తుతం తీవ్రమైన యూరియా కొరతతో పోరాడుతున్నారు. ఇది కేవలం పంపిణీ వ్యవస్థలోని సాంకేతిక లోపం మాత్రమే కాదు, అంతర్గతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నెలకొన్న రాజకీయ సంక్షోభానికి దర్పణం పడుతోంది. గతంలో టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు యూరియా కొరత ఇంత పెద్ద స్థాయిలో కనిపించలేదని, కానీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ సమస్య తీవ్రరూపం దాల్చిందని రైతులు మరియు రాజకీయ విశ్లేషకులు ఆరోపిస్తున్నారు. ఈ పరిస్థితి వెనుక ఉన్న ప్రధాన కారణాలను మరియు దాని రాజకీయ కోణాన్ని లోతుగా పరిశీలించాలి.

?తెలంగాణ ఏర్పడిన తర్వాత వ్యవసాయ రంగం గణనీయంగా పురోగమించింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, రైతుబంధు వంటి పథకాల కారణంగా రాష్ట్రంలో సాగు విస్తీర్ణం 2014లో 1.31 కోట్ల ఎకరాల నుంచి 2022-23 నాటికి 2.20 కోట్ల ఎకరాలకు పెరిగింది. ఈ సాగు విస్తీర్ణంలో వరి మరియు మొక్కజొన్న వంటి యూరియా అవసరం అధికంగా ఉన్న పంటలు ప్రధానంగా ఉన్నాయి. 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్రానికి అవసరమైన యూరియాను 20.2 లక్షల మెట్రిక్ టన్నులుగా అంచనా వేసి కేంద్రానికి ముందే నివేదించినప్పటికీ, సరఫరాలో తీవ్ర జాప్యం జరుగుతోందని రాష్ట్ర ప్రభుత్వం ఆరోపిస్తోంది.

?ఈ జాప్యం వెనుక కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాకుండా రాజకీయ కారణాలు కూడా ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మధ్య సహకారం కొరవడిందన్న విమర్శలు ప్రబలంగా ఉన్నాయి. బీజేపీ పాలిత రాష్ట్రాలకు యూరియా సరఫరా సక్రమంగా జరుగుతోందని, కానీ కాంగ్రెస్ వంటి ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం ఉద్దేశపూర్వకంగా మొండి వైఖరి అవలంబిస్తోందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. ప్రతిపక్షాలను రాజకీయంగా, ఆర్థికంగా బలహీనపరిచేందుకు కేంద్రం యూరియాను ఒక అస్త్రంగా వాడుకుంటోందని కాంగ్రెస్ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు.

?దీనికి సమాధానంగా, తెలంగాణ బీజేపీ నాయకులు యూరియా కొరత అనేది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించిన సమస్య అని, రాజకీయ లబ్ధి కోసమే ఈ ఆరోపణలు చేస్తున్నారని వాదిస్తున్నారు. కేంద్రం యూరియా సరఫరాలో ఎలాంటి వివక్ష చూపడం లేదని, రాష్ట్ర ప్రభుత్వమే పంపిణీ వ్యవస్థలో లోపాలను సరిదిద్దలేకపోతోందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణకు అవసరమైన యూరియాలో భారీ కొరత ఉందని, కేంద్రం సరఫరాలో జాప్యం చేయడం వల్లనే ఈ సమస్య తలెత్తిందని గణాంకాలతో సహా వివరించారు. ఉదాహరణకు, ఏప్రిల్‌లో 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 1.21 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా అయ్యాయని ఆయన పేర్కొన్నారు. దీనికి భిన్నంగా, కేంద్రం అవసరం కంటే ఎక్కువ యూరియా కేటాయించిందని, మిగిలిన యూరియా ఎక్కడికి వెళ్లిందని బీజేపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు.

?ఈ రాజకీయ ఆరోపణలు మరియు ప్రతి ఆరోపణల మధ్య తీవ్రంగా నష్టపోతున్నది రైతులు మాత్రమే. యూరియా కొరత కారణంగా అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రైవేట్ డీలర్లు ఈ పరిస్థితిని అవకాశంగా తీసుకుని బ్లాక్ మార్కెట్‌లో యూరియా విక్రయిస్తున్నారు. రూ. 276కు అమ్మాల్సిన యూరియా బస్తా రూ. 330 వరకు అమ్ముతున్నారు. ఈ దోపిడీపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి, ప్రైవేట్ డీలర్లతో వారి కుమ్మక్కుకు నిదర్శనంగా నిలుస్తోంది. సకాలంలో యూరియా అందకపోవడం వల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతుంది, తద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మరింత దెబ్బతింటుంది.

?ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కేవలం రాజకీయ ఆరోపణలు, సవాళ్లు కావు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి తమ పంతాలు పక్కన పెట్టి రైతు సంక్షేమం కోసం పనిచేయాలి. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, యూరియా డిమాండ్‌ను మరింత కచ్చితత్వంతో అంచనా వేయాలి. అలాగే, కేంద్రంతో నిరంతర సమన్వయం చేసుకుంటూ, యూరియా సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు ముందుగానే చేయాలి. అదే సమయంలో, కేంద్రం కూడా రాజకీయాలకు అతీతంగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు యూరియాను సకాలంలో, పారదర్శకంగా సరఫరా చేయాలి. యూరియా లభ్యతపై ఆన్‌లైన్ డేటాబేస్‌ను నిర్వహించడం, బ్లాక్ మార్కెట్%బ200ఎ%ను అరికట్టడానికి నిఘా పెంచడం, ప్రైవేట్ డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం వంటివి కూడా అత్యవసరం. అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది, లేకపోతే ఈ రాజకీయ పంతాల మధ్య రైతుల కష్టాలు కొనసాగుతూనే ఉంటాయి.



**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863

# గిరిజనుల అభివృద్ధికి చర్యలు : మంత్రి సంధ్యారాణి



గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి సంధ్యారాణి పేర్కొన్నారు. శ్రీశైలంలో గిరిజన బహుళ ప్రయోజన మార్కెటింగ్ కేంద్రం భవననిర్మాణానికిఆమె శంకుస్థాపన చేశారు.శ్రీశైలంగిరిజనుల అభివృద్ధికిప్రభుత్వంచర్యలుతీసు కుంటుందనిమంత్రిసంధ్యారాణి పేర్కొన్నారు.శ్రీశైలంలోగిరి జన బహుళప్రయోజన మార్కెటింగ్ కేంద్రంభవన నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.కోటి మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్రైబల్ మల్టిపర్పస్ మార్కెటింగ్ కేంద్రంగిరిజనసమాజానికి వరవని.. నిర్మాణం పూర్తయితే శ్రీశైలం, పరిసర ప్రాంతాల్లోని వారికి సామాజికంగా, ఆర్థికంగా ప్రయోజనం ఉంటుందన్నారు. గిరిజనులు ఉత్పత్తి చేసే వ్యవసాయ పంటలు, వనరులు, ఉత్పత్తులు, హస్తకళలు, చిన్న తరహా పరిశ్రమల ఉత్పత్తులను నేరుగా మార్కెట్‌కు చేరవేసే వేదికగా ఇది పనిచేస్తుందని చెప్పారు.గిరిజనులు మధ్యవర్తులు లేకుండానే ఉత్పత్తులకు మద్దతు ధరకు విక్రయించుకునే అవకాశం ఉంటుందన్నారు. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు, గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కేంద్రాలు మరిన్ని ప్రాంతాల్లో స్థాపించి, గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవి, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ నల్లమల అడవుల్లో నివసిస్తున్న చెంచు గిరిజనుల సంక్షేమానికి, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ కార్యక్రమాలను అందిపుచ్చుకొని చెంచులు అందరు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, జయసూర్య, గిరిజన సంక్షేమ శాఖ, ఐటీడీఏ అధికారులు పాల్గొన్నారు

# ఏపీలో నూతన బార్ పాలసీ.. లైసెన్స్ ఫీజు భారీగా తగ్గింపు



నూతన బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులను ఏపీ ప్రభుత్వం భారీగా తగ్గించింది. అలాగే లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించింది. ఈ నిర్ణయం దరఖాస్తుదారులకు ఆర్థికంగా లాభదాయకం కానుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. నూతన బార్ పాలసీలో భాగంగా బార్ లైసెన్స్ ఫీజులను ఏపీ ప్రభుత్వం భారీగా తగ్గించింది. అలాగే లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే వెసులుబాటు కూడా కల్పించింది. ఈ నిర్ణయం దరఖాస్తుదారులకు ఆర్థికంగా లాభదాయకం కానుందని ప్రొహిబిషన్, ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు.కొత్త బార్ విధానంలో 50 వేల జనాభా ఉన్న పట్టణాలకు రూ.35 లక్షలు, 50 వేల నుంచి 5 లక్షల వరకు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షలకు మించి జనాభా ఉన్న నగరాలకు రూ.75 లక్షలుగా ఫీజును నిర్ణయించారు. ఇది రిటైల్ ఏ4 దుకాణాలతో పోలిస్తే 26-48 శాతం తక్కువ అని నిశాంత్ కుమార్ తెలిపారు. అంటే.. తంలో బార్ లైసెన్స్ కోసం కడపలో రూ.1.97కోట్లు, అనంతపురంలో రూ.1.79కోట్లు,తిరుపతిలో ర.1.72కోట్లు,ఒంగోలులోరూ.1.40 కోట్లుఉండగా..కొత్త పాలసీ ప్రకారం రూ.55లక్షలుమాత్రమేచెల్లి ంచాల్సి ఉంటుంది.అలాగేదరఖాస్తు ఫీజు నురూ.5లక్షలవరకు తగ్గించినట్లు నిశాంత్ కుమార్ తెలిపారు. పాత విధానంలో 90 శాతం పట్టణ స్థానిక సంస్థల్లోని బార్లకు రూ.5లక్షలకు మించిచెల్లించాల్సివచ్చేది.విశాఖపట్నం, విజయవాడ,రాజ మహేంద్రవరం,నెల్లూరు,గుంటూరు నగరాల్లోని 362 బార్లకు గతంలో 10 లక్షల చొప్పున రుసుం ఉండేది. మదనపల్లె, చీరాల, బాపట్ల, ఒంగోలు వంటి మున్సిపాలిటీల్లోని 339 బార్లకు 7.5 లక్షల చొప్పున ఫీజు ఉండేది. కానీ ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా దరఖాస్తు రుసుమును రూ.5 లక్షలుగా నిర్ణయించారు

# కాంగ్రెసోళ్లే దళారులు.. నల్లబజారుకు తరలిస్తున్నది వాళ్లే: కేటీఆర్

**కేంద్రం దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలి**

**పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల కొరత రాలే**

**రేవంత్ సర్కారు అసమర్థత వల్లే రైతులకు కష్టం**

**ఊరూరా చాంతాడంత లైన్లు కడుతున్న రైతులు**

**అన్నదాతలు అధికారుల కాళ్లపై పడాల్సిన దుస్థితి**

**యూరియా కొరతపై పార్లమెంట్‌లో కాంగ్రెస్, బీజేపీ సభ్యులు ఎందుకు మాట్లాడటం లేదు?**

**కొరతపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్**



రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదేనని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ నాయకులే యూరియాను బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో ఎరువుల కొరత పాపం ముమ్మాటికీ రాష్ట్రంలోని కాంగ్రెస్, కేంద్రంలోని బీజేపీలదేనని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ నాయకులే యూరియాను బ్లాక్ మార్కెట్లోకి తరలిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. ఎరువులను కొందరు కాంగ్రె స్ నాయకులు బ్లాక్ మారెట్‌లో అమ్ముకుంటున్నారన్న ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 70 లక్షల మంది తెలంగాణ రైతులు యూరియా కోసం అల్లాడుతుంటే కాంగ్రెస్, బీజేపీలు ఎలక్షన్లు, కలెక్షన్లు అని నాటకాలు ఆడుతున్నాయని విమర్శించారు. ఎరువుల కొరతపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలని, లేకుంటే క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పోరాట కార్యాచరణను ప్రకటిస్తామని హెచ్చరించారు.హైదరాబాద్‌లోని నందినగర్ నివాసంలో బుధవారం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసమర్థత, అనుభవలేమి, ప్రణాళిక రాహిత్యంతోనే యూరియా కొరత రైతులను వేధిస్తున్నదని విమర్శించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న పదేండ్లలో ఏ ఒకరోజు కూడా ఎరువుల కొరత రాలేదని గుర్తుచేశారు. సీజన్‌కు ఆరు నెలల ముందే 24 గంటలపాటు మానిటరింగ్ చేసి కేసీఆర్ ఎరువులను తీసుకొచ్చేవారని చెప్పారు. కానీ, రెండు నెలలుగా తెలంగాణలోని ఏ పల్లె చూసినా రైతుల దయనీయ పరిస్థితి కనిపిస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఎరువుల కోసం చాంతాడంత లైన్లో ఎండలో ఎండుతూ, వానలో తడుస్తూ నిలబడి రైతులు అవస్థలు పడుతున్నారని తెలిపారు. యూరియా కోసం దుకాణాల ముందు మహిళా రైతులు రాత్రంతా పడిగాపులు పడే పరిస్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు.కేసీఆర్ ప్రభుత్వంలో ఎన్నడూ ఇలా లేదుకేసీఆర్ ప్రభుత్వంలో ఆరు నెలల ముందు నుంచే ఎరువుల కోసం ముందస్తు ప్రణాళిక తయారు చేసేవాళ్లమని, ఆరు నెలల ముందే బఫర్‌స్టాక్‌ను తీసుకొచ్చి గోదాముల్లో నిలువ చేసి రైతులకు అందించేవాళ్లమని కేటీఆర్ చెప్పారు. రైతుల కడుపులో సల్ల కదలకుండా ఇంటికి ఎరువుల బస్తాలు పంపామని గుర్తుచేశారు. కానీ, 'కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వానకాలం సీజన్ మొదలైనా దున్నపోతు మీద వాన పడ్డట్టుగా ఒక సమీక్ష, సన్నద్ధత, ప్రణాళిక లేకుండా ఉన్నది. రేవంత్ ప్రభుత్వ అనుభవరాహిత్యం, ప్రణాళికారాహిత్యం, పరిపాలన చేతకానితనం రాష్ట్ర ప్రజలకు అర్థమైంది. ఇతర అంశాల మీద దృష్టి పెట్టడం వల్ల ఇవాళ రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉన్నది. రైతులు అవస్థలు పడుతున్నరు' అని కేటీఆర్ దుయ్యబట్టారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ, మారెటింగ్ శాఖ, రవాణా శాఖ, జిల్లా యంత్రాంగం మధ్య తీవ్రమైన సమన్వయ లోపం ఉన్నదని, అందుకే వచ్చిన ఎరువులను కూడా సరిగా పంపిణీ చేయలేకపోతున్నారని విమర్శించారు. 'ఒకవైపు రాష్ట్రంలో ఏ ఊరికి పోయినా చాంతాడంత లైన్లు కనిపిస్తుంటే సీఎం రేవంత్ మాత్రం అసలు ఎరువుల కొరతే లేదు. ఇదంతా కృత్రిమ కొరత, సోషల్‌మీడియాలో చేస్తున్న దుష్ప్రచారం అని జూబ్లీహిల్స్ ప్యాలెస్‌లో కూర్చొని పనికిమాలిన డైలాగులతో టైంపాస్ చేస్తున్నారు. దమ్ముంటే ముఖ్యమంత్రిగానీ, మంత్రులుగానీ గ్రామాల్లోకి వెళ్లి రైతులతో మాట్లాడాలి' అని కేటీఆర్ సవాల్ చేశారు.

**ఎవరిది డ్రామా? రేవంత్ చెప్పాలి**

24 గంటలూ బురద రాజకీయాలు చేయడమే తప్ప రైతులకు పనికొచ్చే ఒక్క పని కూడా రేవంత్‌రెడ్డి చేయడం లేదని కేటీఆర్ విమర్శించారు. కొన్నిచోట్ల కాంగ్రెస్ నాయకులే ఎరువులను బ్లాక్‌లో అమ్ముతున్నారనే అనుమానాలు వస్తున్నాయని చెప్పారు. 'ప్రైవేటు కంపెనీలకు లబ్ధి కలిగించి వారి దగ్గర నుంచి ముడుపులు తీసుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఏమైనా ఉన్నదా? కృత్రిమ కొరత సృష్టించి ఎరువులను అధిక ధరలకు అమ్మి కాంగ్రెస్ నేతలు లబ్ధి పొందాలని చూస్తున్నారా? రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని సీఎం చెప్తుంటే, అకడ ఢిల్లీలో కాంగ్రెస్ ఎంపీలు మాత్రం కేంద్రం సరిపోయేంత ఎరువులు ఇవ్వలేదని ఆందోళన చేస్తున్నరు. అంటే సీఎం చెప్తున్నది అబద్ధమా? కాంగ్రెస్ ఎంపీలు ఆడుతున్నది డ్రామానా? స్పష్టం చేయాలి. 51సార్లు ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి ముఖం చూసైనా 51 బస్తాల యూరియాను మోదీ ప్రభుత్వం ఇవ్వలేదు. ఇవాళ రాష్ట్రంలో పుట్టినరోజు గిఫ్ట్‌గా ఎరువుల బస్తాలను ఇచ్చే దుస్థితి వచ్చిందంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఇంతకంటే సిగ్గుచేటు ఇంకొకటి లేదు' అని కేటీఆర్ విమర్శించారు.

**త్వరలో కార్యాచరణ ప్రకటిస్తాం**

రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో 70 లక్షల మంది తెలంగాణ రైతులు నష్టపోతున్నారని కేటీఆర్ చెప్పారు. వారి తరఫున కొట్లాడటానికి బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉన్నదని, త్వరలోనే పోరాట కార్యాచరణ కూడా ప్రకటిస్తామని తెలిపారు. ఢిల్లీకి నోట్ల మూటలు మోయడంలో చూపించిన శ్రద్ధలో పావు వంతైనా ఎరువుల బస్తాలు తీసుకురావడంలో రేవంత్‌రెడ్డి చూపిస్తే ఇవాళ ఈ సంక్షోభం వచ్చేదే కాదని స్పష్టం చేశారు. 'ఇంత జరుగుతుంటే ఒక బీజేపీ ఎంపీ, కేంద్రం మంత్రి, ఎమ్మెల్యే, నాయకుడు రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తున్నదని అడగడం లేదు. కనీసం కేంద్రం నుంచి ఎన్ని ఎరువులు వచ్చాయనేది కూడా చెప్పడం లేదు. 8౦8 సున్నా అని మేము ఎప్పుడో చెప్పాము. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా కూడా తెలంగాణ రాష్ట్రానికి వచ్చేది గుండు సున్నా అని చెప్పిన మాటలు ఇప్పుడు నిజమయ్యాయి' అని కేటీఆర్ స్పష్టంచేశారు.

**రామగుండం ఫ్యాక్టరీ పూర్తిగా ఎందుకు పనిచేయడం లేదు?**

రామగుండం ఫెర్టిలైజర్ ఫ్యాక్టరీ పూర్తి సామర్థ్యంతో ఎందుకు పనిచేయడం లేదని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ విషయంలో కేంద్రం స్పందించి ఫెర్టిలైజర్ యూనిట్లు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 'బీఆర్ఎస్ హయాంలో సీజన్ మొదలుకాకముందే కేసీఆర్ 24 గంటలపాటు మానిటరింగ్ చేసి ఎకడా ఎరువుల కొరత రాకుండా అందరినీ ఉరికిచ్చేవారు. ఎరువులు తకువ ఉన్నాయని తెలిస్తే అధికారులు, మంత్రులను ఢిల్లీకి పంపించి సరిపడేంత స్టాక్ తెప్పించేవారు. ఎరువుల కొరతపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్వేతపత్రం విడుదల చేయాలి. లేకుంటే క్షేత్రస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దాకా పోరాట కార్యచరణను ప్రకటిస్తాం. రాబోయే వారం రోజులపాటు ఎరువుల పంపిణీ జరిగే ప్రాంతాలకు వెళ్లి కేసీఆర్ ఉన్నప్పుడు ఎలా ఉండేది? ఇప్పుడు ఎలా ఉన్నదో రైతులకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నేతలు వివరించాలి. హైదరాబాద్‌లో వ్యవసాయ శాఖ కార్యదర్శిని కలిసి ఎరువుల కొరతపై మేం చర్చిస్తాం. సమస్య పరిషారానికి ఏం చేస్తున్నారో అడిగి తెలుసుకుంటాం. రైతులు ఎవరూ ధైర్యం కోల్పోవద్దు. బీఆర్ఎస్ అండగా ఉంటుంది. రైతుల తరఫున ప్రభుత్వాన్ని నిలదీస్తాం' అని కేటీఆర్ తెలంగాణ రైతాంగానికి భరోసా ఇచ్చారు.

**ఉపరాష్ట్రపతి ఎన్నికపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు**

కాంగ్రెస్, బీజేపీ రెండూ తమకు సమానమేనని, వాటికి తాము సమదూరమే పాటిస్తున్నామని కేటీఆర్ స్పష్టంచేశారు. బీఆర్ఎస్ సర్వ స్వతంత్ర పార్టీ అని, ఎన్డీయే, ఇండియా కూటములకు చెందిన వారెవ్వరూ మా పార్టీని సంప్రదించలేదు. ఉప రాష్ట్రపతి ఎన్నికపై బీఆర్ఎస్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఎన్నికల తేదీ సెప్టెంబర్ 9 నాటికి పార్టీలో చర్చించి వైఖరిని ప్రకటిస్తాం. మేము ఎన్డీయే కూటమిలో లేము. ఇండియా కూటమిలోనూ లేము. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటాం' అని కేటీఆర్ తెలిపారు. 'కాంగ్రెస్ ఒక చిల్లర పార్టీ. ఒక థర్డ్ క్లాస్ పార్టీ. తెలంగాణ ప్రజలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్‌రెడ్డి ఒకవేళ ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ప్రతిపాదిస్తే మేము ఎలా సపోర్ట్ చేస్తాం? బీసీల మీద ప్రేమ కురిపించే కాంగ్రెస్ పార్టీ మరి బీసీ నాయకుడిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎందుకు పెట్టలేదు? కంచ ఐలయ్య లాంటి మేధావులను పోటీలో పెట్టొచ్చు కదా? కాంగ్రెస్, బీజేపీ పార్టీలతో తెలంగాణకు పైసా ప్రయోజనం రాదు. వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తెలంగాణ ప్రజలకు లేదు' అని కేటీఆర్ పేర్కొన్నారు.

**పీవీని కాంగ్రెస్ ఎంత అవమానించిందో మర్చిపోయారా?**

కాంగ్రెస్ పార్టీ తీరు అనాదిగా తెలుగువారిని అవమానిస్తూనే వచ్చిందని ఒక ప్రశ్నకు బదులుగా కేటీఆర్ చెప్పారు. తెలంగాణ బిడ్డ, మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు విషయంలో కాంగ్రెస్ ఫ్రైడ్ ఏమైందని ప్రశ్నించారు. పీవీకి కాంగ్రెస్ చేసిన ద్రోహాన్ని అప్పుడే మర్చిపోయారా? అని నిలదీశారు. దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు ప్రధానిగా సేవలు అందించిన పీవీకి కనీసం ఢిల్లీలో స్మృతివనాన్ని కూడా నిర్మించకుండా కాంగ్రెస్ అవమానించిందని గుర్తుచేశారు. పీవీ అంత్యక్రియలు కూడా సక్రమంగా నిర్వహించకుండా ఆయనను ఎంత దారుణంగాఆార్టీ అవమానించిందో అప్పుడే మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

# తాళం తెరిచి ఎరువుల చోరీ.. తాడిచెర్ల పీఏసీఎస్‌లో 50 బస్తాలు మాయం




యూరియా బస్తాల కోసం ఓ వైపు రైతులు రేయింబవళ్లు పడిగాపులు కాస్తుంటే.. చీకటి పడ్డాక.. దొంగ చాటున 50 బస్తాలను మాయం చేసిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్లలో కలకలం రేపింది. యూరియా బస్తాల కోసం ఓ వైపు రైతులు రేయింబవళ్లు పడిగాపులు కాస్తుంటే.. చీకటి పడ్డాక.. దొంగ చాటున 50 బస్తాలను మాయం చేసిన ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం తాడిచెర్లలో కలకలం రేపింది. వివరాలిలా ఉన్నాయి.. తాడిచెర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి మంగళవారం 444 బస్తాల యూరియా లోడ్ వచ్చింది. కొండంపేట, మల్లారం, పెద్దతూండ్ల, తాడిచెర్ల గ్రామాలకు చెందిన రైతులు అక్కడికి పరుగులు తీయడంతో మరుసటి రోజు యూరియా బస్తాల పంపిణీ ఉంటుందని నిర్వాహకులు చెప్పారు. కొండంపేట రైతులు తాము దూర ప్రాంతం నుంచి ఆటోలో వచ్చామని, ఇప్పుడు వెళ్లి మళ్లీ రేపు రమ్మనడం ఏమిటని నిలదీయడంతో అప్పటికప్పుడు 45 యూరియా బస్తాలను 15 మంది రైతులకు పంపిణీ చేశారు.మిగతా రైతులు వెళ్లిపోయారు. దీంతో ఇంటి దొంగలు రంగప్రవేశం చేశారు. చీకటి పడ్డాక.. కార్యాలయం తాళాలు తెరిచి 50 బస్తాల యూరియాను తమ అనుచరగణానికి తరలించారు. బుధవారం ఉదయం రైతులు యూరియా బస్తాలు తీసుకునేందుకు రాగా అక్కడ 350 బస్తాలు మాత్రమే ఉండడంతో 50 బస్తాలు ఎలా మాయమవుతాయని ప్రశ్నించారు. సిబ్బంది నీళ్లు నమలడంతో రైతులు మరింత కోపోద్రిక్తులయ్యారు. రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు ఇలాకాలోనే దొడ్డిదారిన యూరియా బస్తాలను తమ బంధుగణాలకు తరలించడం సిగ్గుచేటని ఆందోళన వ్యక్తం చేశారు. కలెక్టర్ జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మ.. శ్రీశైలం పది గేట్ల ఎత్తివేత



ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. జలాశయం 10 క్రస్ట్ గేట్లను 18 అడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం : ఎగువ ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద పోటెత్తుతున్నది. జలాశయం 10 క్రస్ట్ గేట్లను 18 అడుగుల మేర ఎత్తి సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల డ్యామ్ గేట్లద్వార 3,22,129 క్యూసెక్కులు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 10,663 క్యూసెక్కులు.. సుంకేసుల నుంచి 1,33,100 క్యూసెక్కులు, హంద్రీ నుంచి 1,125 క్యూసెక్కుల నీరు విడుదలై సాయంత్రానికి 4,78,092 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లో రిజర్వాయర్‌కు చేరుతోంది.అదే విధంగా కుడి, ఎడమ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ద్వారా 65,507 క్యూసెక్కులు, 10 గేట్లు ద్వారా 4,19,790 క్యూసెక్కులు మొత్తంగా 4,85,297 క్యూసెక్కులు అవుట్ ఫ్లో రిలీజ్ నాగార్జున సాగర్ వైపు వెళ్తుందని అధికారులు వివరించారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.80 అడుగులు ఉంది. పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 197.9120 టీఎంసీల నిల్వ ఉంది. జలాశయం గేట్ల ఎత్తుడంతో పెద్ద ఎత్తున పర్యాటకులు జలాశయం అందాలను చూసేందుకు తరలివస్తున్నారు. శ్రీశైలం కృష్ణమ్మ పరవళ్లు చూపరులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి

# టీడీపీ నాయకుల దోపిడీని అడ్డుకుంటాం : వైసీపీ మాజీ మంత్రి కాకాణి




ఏపీలో లిక్కర్‌కేసుతో పాటు మరో 6 కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బెయిల్‌పై బుధవారం విడుదల అయ్యారు. అమరావతి : ఏపీలో లిక్కర్‌కేసుతో పాటు మరో 6 కేసుల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడబెయిల్‌పై బుధవారం విడుదల అయ్యారు. దాదాపు 83 రోజుల పాటు వివిధ కేసుల్లో ఉన్న ఆయనకు అన్ని కేసుల్లో బెయిల్ మంజూరుకావడంతో నెల్లూరు జిల్లా సెంట్రల్ జైలు నుంచి బయటకు వచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై టీడీపీ, కూటమీ నాయకులు అక్రమంగా కేసులు పెట్టి జైలులో పెట్టారని, కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగానే తనపై కేసులు పెట్టారని ఆరోపించారు. సర్వేపల్లిలో టీడీపీ నాయకుడు సోమిరెడ్డి అవినీతికి అడ్డే లేకుండాపోయిం దని విమర్శించారు.ఈ దోపిడీని పోరాటం ద్వారా అడ్డుకుంటామని స్పష్టం చేశారు. కేసులు కోర్టుల్లో ఉన్నందున తానేమి వాటిపై మాట్లాడడం భావ్యంకాదని అన్నారు. మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంటిపై దాడి దుర్మర్గమని అన్నారు

# ఏపీలో దారుణం.. అత్త, మామను చంపిన అల్లుడు.. భార్యపైనా కత్తితో దాడి



ఆంధ్రప్రదేశ్‌లో దారుణం జరిగింది. అత్త, మామ, భార్యపై అల్లుడు కత్తితో దాడి చేయగా అత్త, మామ చనిపోగా భార్యకు తీవ్రగాయాలైన ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో దారుణం జరిగింది. అత్త, మామ భార్యపై అల్లుడు కత్తితో దాడి చేయగా అత్త, మామ చనిపోగా భార్యకు తీవ్రగాయాలైన ఘటన తూర్పుగోదావరి జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలోని నల్లజర్ల మండలం ఘంటావరిగూడెంలో 12 ఏండ్ల క్రితం రామకోటేశ్వరరావు, నాగేశ్వరికి వివాహం జరిగింది.ఏడాది క్రితం నుంచి నాగేశ్వరి పుట్టింటిలో ఉంటుంది. తన గ్రామానికి రావాలని రామకోటేశ్వరరావు అనేక సార్లు కోరినా పట్టించుకోలేదు. దీంతో మామ బాబురావు(50), అత్త శారద(45)ను అల్లుడు కత్తితో దాడిచేసి చంపివేశాడు. అడ్డువచ్చిన భార్య నాగేశ్వరిపైనా కత్తితో దాడిచేసి పారిపోయాడు. నల్లజర్ల పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# యూరియా కోసం తెల్లవారుజాము నుంచే బారులు తీరిన రైతులు యూరియా



కోసం రైతుల అవస్థలు తప్పడం లేదు. పంటను కాపాడుకునేందుకు ఎరువుల కోసం పొద్దు, మాపు అనే తేడా లేకుండా అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. కోసం రైతుల అవస్థలు తప్పడం లేదు. పంటను కాపాడుకునేందుకు ఎరువుల కోసం పొద్దు, మాపు అనే తేడా లేకుండా అన్నదాతలు పడిగాపులు కాస్తున్నారు. వర్షాలను సైతం లెక్కచేయకుండా సహకార సంఘాల వద్ద గంట కొద్ది వేచి ఉంటున్నారు. అయినా వారికి నిరాశే ఎదురవుతున్నది. కాంగ్రెస్ సర్కార్ అలసత్వంతో పంటలు సాగు చేసుకోవాల్సిన రైతులు ఎరువుల కోసం కాలం వెళ్లదీస్తున్నారు. వరంగల్ జిల్లా చెన్నారావుపేట లోని ఓ యూరియా గోదామ్ వద్ద రైతులు బారులు తీరారు. తెల్లవారుజామునే మహిళలు, పురుషులుకు పెద్ద సంఖ్యలో చెన్నారావుపేటకు చేరుకుని క్యూ లైన్లలో నిలబడ్డారు

# భార్యభర్తల కేసు..! నవ్వు ఆపుకోవడం జడ్జి తరం కాలేదు..




ప్రపంచంలో అత్యంత దయగల న్యాయమూర్తిగా పేరుగాంచిన అమెరికన్ న్యాయమూర్తి ఫ్రాంక్ కాప్రియో ఇక లేరు. ప్యాంక్రియాటిక్ కేన్సర్‌తో పోరాడుతూ 88 ఏళ్ల వయసులో మరణించారు. ఆయన పలు కేసుల విషయంలో వ్యవహరించిన తీరు అందరిని ఆకట్టుకుంటుంది. ఆయన కోర్టు గదిని దయతో న్యాయం అందించే పవిత్ర ప్రదేశంగా మార్చారు. ఆయన పలు తీర్పుల్లో నిందితులను దయతో క్షమించి మార్పు వచ్చేలా చేయడమే గాక బాధితుడికి న్యాయం అందేలా చేసేవారు కూడా. ఆయన తీర్పులందించిన పలు కేసులకు సంబంధించిన వీడియోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. వాటిలో ఒకటి ఈ భార్యభర్తల కేసు. ఇది కోర్టులో అంత్యంత నవ్వులు పూయించిన కేసు. భర్తను డామినేట్ చేస్తూ తానే మాట్లాడుతూ ఉండటం చూసి జడ్డి కాప్రియో సైతం నవ్వు ఆపుకోలేకపోయారు. ఏంటంటే..భార్యభర్తలిద్దరూ ఒక కేసులో ఇరుకుంటారు. దాని విచారణ నిమిత్తం కోర్టుకి హాజరవుతారు. అయితే భార్య లిండా ఫీల్డ్స్ తన భర్తను మాట్లాడనివ్వకుండా జరిమాన విధించిన చలానా తీసుకుని స్పీడ్‌గా కోర్టులోకి వచ్చి నాన్‌స్టాప్‌గా మాట్లాడేస్తూ ఉంటుంది.మధ్యలో భర్త జోక్యం చేసుకోవాలని ప్రయత్నించినా..అవకాశం ఇవ్వకుండా. ఆ కారు తనదేనని, అయితే నడిపింది తన భర్తేనని చెబుతుంది. దోషిని తాను కానంటూ టకటక చెప్పేస్తుంది. ఆమె మాట్లకు ఆ కోర్టు హాలులో ఉన్నవాళ్లంతా పడి పడి నవ్వుతారు. ఆమె తీరు చూసి న్యాయమూర్తి కాప్రియో కూడా నవ్వు ఆపుకోలేకపోతారు. అయితే మీరు భర్తను ఈ కేసులోకి పూర్తిగా ఇరికించేయాలనుకుంటున్నారు కదా అని అడగ్గా..మరి నేనెందుకు బలవ్వాలి అంటూ బదులిస్తుంది.అంతా విన్నాక కాప్రియో అసలు ఎందుకు అంత వేగంగా వాహనాన్ని పోనిచ్చారని ఆమె భర్తను ప్రశ్నించగా దానికి కూడా ఆమెనే బదులిస్తుంది. తమకొడుకు ఘోరమైన ప్రమాదానికి గురై ఆస్పత్రిలో ఉన్నాడని. అతడి పర్యవేక్షణ నిమిత్తం తన భర్త రోజుకు రెండు మూడు సార్లు అక్కడకు వెళు న్నారని లిండా ఫీల్డ్స్ వివరిస్తుంది. ఆ హృదయపూర్వకమైన సంభాషణ అనంతరం ఆయన విశాల హృదయంతో ఆ కేసును కొట్టేస్తాడు.

**ట్విస్ట్ ఏంటంటే..**

పసుపు లైట్ వెళ్లినప్పుడూ కారు నడిపినందుకే జరిమానా పడిందని అనుకుంటారు ఆ భార్యభర్తలు, కానీ రెడ్‌లైట్ పడినప్పుడే కారు నడిపామని సీసీఫుటేజ్ ద్వారా తెలుసుకుని కంగుతింటారు.ఇక్కడ ఈ కేసులో తన భర్తదే తప్పన్నట్లు..భార్య మాట్లాడటం, తన భర్తకి మాట్లాడే అవకాశం ఇవ్వకపోవడం..వంటి భార్య అమాయత్వం తీరు అందర్నీ ఆకట్టుకుంది. చివర్లో తన భర్త కావాలని వేగంగా వెళ్లలేదంటూ చెప్పి న్యాయమూర్తి మనసుని గెలుచుకుంది. ఇది న్యాయమూర్తి కాప్రియా విచారించిన కేసుల్లో అత్యంత నవ్వు తెప్పించిన హాస్యస్పదమైన భార్యభర్తల కేసుగా నిలిచిపోయింది.

**న్యాయమూర్తి కాప్రియో నేపథ్యం..**

కాప్రియో సఫోల్క్ విశ్వవిద్యాలయ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేన్ పూర్తి చేశారు. అతను రోడ్ ఐలాండ్ ఆర్మీ నేషనల్ గార్డ్‌లో పనిచేశాడు. అతను 1962లో ప్రావిడెన్స్ సిటీ కౌన్సిపట్టల్‌కు ఎన్నికయ్యాడు. కాప్రియో 1985 నుంచి 2023లో పదవీ విరమణ చేసే వరకు ప్రావిడెన్స్‌లో మునిసిపల్ జడ్జిగా పనిచేశారు.ఆయన 2018 నుంచి 2020 వరకు టెలివిజన్ సిరీస్ కాట్ ఇన్ ప్రావిడెన్స్‌లో దయగల న్యాయమూర్తిగా నటించిన తీరు అందరిని బాగా ఆకట్టుకుంది. అదీగాక ఈ సిరీస్ జాతీయ స్థాయిలో ప్రశారం కావడంతో కాప్రియో మరింత ఫేమస్ అయిపోయారు. న్యాయం ఎల్లప్పుడూ దయను కలిగి ఉండాలనే ఆయన ఆ కాంక్షే ఈ సిరీస్ ప్రధాన ఉద్దేశ్యం కావడం విశేషం. అందువల్లే ఈ షో మరింత హైలెట్‌గా నిలిచి ఆయన పేరు దశదిశలా మారుమ్రోగిపోయింది.

# తొమ్మిది పదుల వయసులో ఆ తల్లికి ఎంత కష్టం..?



అవధులు లేని ప్రేమ తల్లి ప్రేమ. అందుకే కాబోలు అమ్మ ప్రేమ కోసం..చరిత్రలో ఎందరో మహానుభావులు తమ సర్వస్వాన్ని త్యజించేందుకు సిద్ధపడ్డారు. వెలకట్టలేని ఆ గొప్ప ?ప్రేమకు దైవుడు సైతం తలవంచుతాడని ఆర్యోక్తి. ఇదంతా ఎందుకంటే..నేరమే చేసినా..ఆ తల్లి మాత్రం తన కొడుకుని మంచివాడనే అంటుంది. అలాంటి అసామాన్యమైన ఘటనే ఇక్కడ చోటుచేసుకుంది. ఈ ఉదంతం తల్లిప్రేమ అనంతం ..బిడ్డ కోసం ఎంతటి సాహసానికైనా ఒడిగడుతుంది అని మరోసారి రుజువు చేస్తోంది.అంతులేని తల్లిప్రేమకు నిదర్శనం ఈ ఘటన. ఇది చైనాలో చోటుచేసుకుంది. ఒక హైప్రొఫైల్ కేసులో లిన్(57) అనే వ్యక్తి అరెస్టు అయ్యాడు. అతడు నగరంలో స్థానిక వ్యవస్థాపకుడు హువాంగ్ అనే వ్యక్తి సుమారు రూ. 140 కోట్లు బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో అరెస్టు అయ్యాడు. ఈ కేసు చైనా జెజియాంగ్ ప్రావిన్స్‌లోని జౌషాన్ మున్సిపల్ ఇంటర్మీడియట్ కోర్టులో విచారణ కొనసాగుతోంది. చివరి విచారణ గత నెల జూలై 30న జరిగింది. ఈ విషయం తెలుసుకున్న లిన్ తల్లి హి తల్లిడిల్లిపోయింది. తన కొడుకు ఏ నేరం చేయలేదంటూ కన్నీరుమున్నీరుగా విలపించింది. పైగా ఆ ఆరోపణలు ఆవాస్తవం అని ఆమె బలంగా విశ్వసిస్తుండటం విశేషం. అంతేగాదు తన కొడుకుని ఈ కేసు నుంచి బయటపడేసేలా ఏదైనా చేయాలని పలు రకాలుగా అన్వేషించింది. ఇక ఏ లాయర్‌ని నమ్మాలనుకోలేదో లేక తానే రక్షించుకోగలనన్న నమ్మకమో..! గానీ ఆ తల్లి హి లా పుస్తకాలు కుస్తీ పట్టి మరి తన కొడుకుని రక్షించుకోవాలని స్ట్రాంగ్‌గా డిసైడ్ అయ్యింది. కుటుంబ సభ్యులు 90 ఏళ్ల వయసులో ఎందుకు ఈ రిస్క్ అదంతా తాము చూసుకుంటామని చెప్పినా..ససేమిరా అంటూ చట్టం గురించి తెలుసుకోవాలని మంకుపట్టుపట్టి.. క్రిమినల్ లా పుస్తకాలను కొనుగోలు చేసి మరి చదివేందుకు సిద్ధమైంది ఆ తల్లి. దగ్గర దగ్గర తొంభైఏళ్లు పైనే ఉంటాయి ఆ వృద్ధురాలికి. కానీ ఆమె వయోసంబంధిత భారాన్ని ఖాతారు చేయకుండా తగ్గేదేలా అంటూ ప్రతినిత్యం కోర్టుని సందర్శిస్తూ..ఆ కేసుకి సంబంధించిన పూర్వపరాలన్నింటిని క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోందామె.

**కేసు వివరాలు :** లిన్ స్థానిక వ్యవస్థాపకుడు హువాండ్‌తో గ్యాస్ ఉత్పత్తి బిజినెస్ చేస్తున్నారు. 2009 వరకు చైనాలో టాప్ ధనవంతుల్లో ఒకడిగా మంచి లాభాలు అందుకున్నాడు లిన్. అయితే తరచుగా చెల్లింపులను సకాలంలో చెల్లించడంలో విఫలమవ్వడంతో ఫ్యాక్టరీలో ఉత్పత్తిని నిలిపివేయాల్సి వచ్చేది. దాంతో బిజినెస్ తీవ్ర నష్టాలకు దారితీసింది. ఆ నేపథ్యంలోనే 2014 నుంచి 2017 మధ్య లిన్ తన అకౌంటెంట్‌తో కలిసి అక్రమదారుల్లో పయనించాడు. తన పార్టనర్ హువాంగ్‌ని అక్రమ పద్ధతిలో వ్యాపారం చేస్తున్నట్లు ఏజెన్సీలకు చెబుతానంటూ బ్లాక్ మెయిల్ చేసి దాదాపు రూ. 140 కోట్లు వసూలు చేశాడు. అతడి ఆగడాలకు తాళ్లలేక 2023లో పోలీసులను ఆశ్రయించాడు హువాంగ్. పోలీసుల విచారణలో అది నిజమని తేలడంతో లిన్‌ని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. కొడుకు చేతికి వేసిన సంకెళ్లను చూసి 'హి'కి గుండె ఆగినంత పనైంది. ఆ నేపథ్యంలోనే ఆ తల్లి తన కొడుకుని రక్షించుకునేందుకు ఇలా లా పుస్తకాలను చేతబట్టింది. తన కొడుకు లాంటి మిగతా కేసులను స్టడీ చేసి మరీ రక్షించుకోవాలని ఆశిస్తోందా తల్లి. ఈ విధంగానైనా తన కొడుకునే కనులారా చూసుకోవాలని కోర్టుకి హాజరవుతూనే ఉంటోంది ఆ వృద్ధురాలు. కొడుకుని చూసి భావోద్వే గానికి గురై స్పృహ తప్పుతున్నా..ఆమెకు కేటాయించిన అంబులెన్స్ వైద్యులచే చెకప్ చేయించుకునేందుకు అస్సలు ఇష్టపడటం లేదు. ఆమె ధ్యాసంతా కొడుకుని కేసు నుంచి బయట పడేయా లన్నదే. ఈ తల్లి హి కథ నెట్టింట అందర్నీ తెగ ఆకర్షిం చడమే గాక తల్లి ప్రేమ మించినది మరొకటి లేదు అని వ్యాఖ్యా నిస్తున్నారు. అంతేగాదు ఆమె కొడుకు అతి త్వరలోనే రిలీజ కావాలని భంగ వంతుడిని ప్రార్థిస్తున్నాం అంటూ పోస్టులు పెడుతుండటం గమనార్హం.

# 'స్ట్రీట్‌లైట్ ఆంటీ': భద్రతకు వెలుగుగా నిలిచింది..!



సాయం అంటే కోట్లు కొద్దీ డబ్బు కుమ్మరించడం కాదు. కేవలం డబ్బు రూపంలో కాదు..ఏ రూపంలోనైన తోడ్పాటుని అందించొచ్చని ప్రూవ్ చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు చాలామంది. సాయం చేయాలన్న సంకల్పంల ఉంటే.. ఏ విధంగానైనా చెయ్యొచ్చని తమ చేతలతో చెప్పకనే చెబుతున్నారు వారంతా. అచ్చం అలాంటి స్టోరీనే నెట్టింట తెగ వైరల్‌గా మారింది. ఆ మహిళ విశాల హృదయానికి ఫిదా అవ్వుతూ..ప్రశంసలతో ముంచెత్తుతున్నారు నెటిజన్లు.60 ఏళ్ల సన్ మెయిహువా చైనాలోని హునాన్ ప్రావిన్స్‌లో ఒక చిన్న కిరాయి దుకాణం నుడుపుతోంది. అయితే ఆ దుకాణం వెలుపల లైట్లు ఆ దారిన వెళ్లే బాటసారుల కోసం ప్రతిరోజు సాయంత్రం ఆన్ అయ్యే ఉంటాయి. అంతేగాదు తన దుకాణం మూసివేసే టైమింగ్స్‌ని కూడా మార్పు చేసుకుంది. రాత్రి రెండు గంటల వరకు లైట్లు ఆన్ అయ్యేలా చూస్తుంది సన్. అలా ఎందుకంటే..ఆ సమయంలో వచ్చే ఆడపిల్లలు, వృద్ధులు, మహిళలు భయం లేకుండా భద్రంగా ఇంటికి వెళ్లేందుకు ఆ వెలుగు దారి చూపిస్తుందనేది ఆమె నమ్మకం. ఆ మహిళ మంచి మనసుని తెలుసుకున్న స్థానికులు కూడా ఆమెకు అనతికాలంలోనే అభిమానులుగా మారడమే గాక నమ్మకస్తురాలైన స్నేహితురాలిగా సన్‌ను విశ్వసించారు. అంతేగాదు అక్కడి వాళ్లు ఊరెళ్లటప్పుడూ తమ ఇంటి తాళాలు కూడా ఆమెకే ఇచ్చేలా స్థానికుల నమ్మకాన్ని గెలుచుకుంది. దాంతో అక్కడి వాళ్లంతా ముద్దుగా ఆమెను స్ట్రీట్ లైట్ ఆంటీగా పిలుస్తుంటారు. అలాగే తన దుకాణం వద్ద ఒక ల్యాండ్‌లైన్ ఫోన్‌ని కూడా ఏర్పాటు చేసింది.

మొబైల్ ఫోన్ లేని పిల్లలు, వృద్ధులకు ఉచితంగా కాల్ చేసుకునేలా ఈ సదుపాయన్ని ఏర్పాటు చేసేందామె. ఆ మహిళ, తన భర్త అక్కడే 20 ఏళ్లుగా నివాసిస్తున్నారు. తాము కష్టాల్లో ఉన్నప్పుడూ ఈ సమాజమే తమను ఆదుకుందని, అందుకే తమ వంతుగా ఈ విధంగా తిరిగి ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామని నవ్వుతూ చెబుతున్నారు ఆ దంపతులు. ఆమె కథ ఆన్‌లైన్‌లో తెగ వైరల్ అవ్వడంతో దాతృత్వం, శ్రద్ధకు నిర్వచనం ఆమె అని అంటున్నారు. ఇలా వెలుగుతో దారి చూపేలా చొరవ చూపేందుకు ధైర్యం, ఓపిక ఎంతో కావాల్సి ఉంటుంది. అంత ఈజీగా చేసే సేవా కార్యక్రమం కూడా కాదది అంటూ స్ట్రీట్‌లైట్ ఆంటీపై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు నెటిజన్లు.

# దుకాణం నడుపుతున్న ఏడేళ్ల చిన్నారి..! బెస్ట్ పేరెంటింగ్ పాఠం



నిమ్మరసం దుకాణం నడుపుతున్న ఏడేళ్ల చిన్నారి వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.ఈ వీడియో నెటిజన్లను తెగ ఆకర్షిస్తోంది. అలా ఎందుకు అమ్ముతుందో పాపం అనుకునేలోపు ఆశ్చర్యం కలిగించేలా ఆర్థిక పాఠాల గురించి బెబుతోంది ఆ చిన్నారి. ప్రతి తల్లిదండ్రులు ఇలా ఉంటే పిల్లలు వృద్ధిలోకి వస్తారని కళ్లకుకట్టినట్లు చూపించే బెస్ట్ పేరెంటింగ్ పాఠం ఇది. సమాజానికి ఇలాంటి తలిదండ్రులే అవసరం అని ప్రశంసిస్తున్నారు నెటిజన్లు. ఆ వీడియోలో ఏడేళ్ల చిన్నారి ఒక వీధిలో నిమ్మరసం అమ్ముతూ కనిపిస్తుంది. ఆ చిన్నారి తోపాటు అమ్మమ్మ, తండ్రి కూడా ఉన్నారు. దీన్ని కంటెంట్ క్రియేటర్ పూర్వ ఘరత్ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశారు. కంటెంట్ క్రియేటర్ పూర్వ ఆ చిన్నారి ఇలా దుకాణం నడపడాన్ని గమనించి వారి అనుమతితోనే ఈ వీడియో తీస్తోంది. అసలు ఆ చిన్నారి ఇలా ఎందుకు చేస్తుందని ఆమె అమ్మమ్మను, తండ్రిని అడుగుతుంది. ఆ తండ్రి మీరు రిచ్ డాడ్ పూర్ డాడ్ పుస్తకం చదివారా అని ప్రశ్నిస్తాడు. తన కూతురు ఆ పుస్తకం నుంచి ప్రేరణ పొంది ఇలా వ్యాపారం మొదలు పెట్టిందని వివరిస్తాడు. ఆ పస్తకం నుంచి తెలుసుకున్నదాన్ని నేర్చుకునేలా ఇలా ఆచరణలో పెట్టించానని చెబుతాడు ఆ తండ్రి.అది విని కంటెంట్ క్రియేటర్ పూర్వ ఇంత చిన్న వయసులోనే ఆర్థిక స్వేచ్ఛ గురించి నేరుకుంటుందా అని విస్తుపోతుందామె. ఇలాంటి తల్లిదండ్రేలే కదా సమాజానికి కావాలి అంటూ ఆ పేరెంట్స్‌ని చేసిన పనికి ప్రశంసిస్తుంది కంటెంట్ క్రియేటర్.కలలు కనడం, నిర్మించడ, తనను తాను నమ్మడం వంటివి ఆచరణలో పెట్టినప్పుడే తెలుస్తుందని చేతల ద్వారా బహుచక్కగా వివరించారు ఆ చిన్నారి తల్లిదండ్రులు. గొప్ప తల్లిదండ్రులుగా ఉండటం అంటే ఇదే. కేవలం గ్రేడులు, మంచి మార్కులు కాదు..జీవిత పాఠాలు నేర్పించాలి, మనం లేకపోయినా..ఆ చిన్నారులు తమ జీవితాన్ని నిర్భయంగా లీడ్ చేయగల సామర్థ్యం పెంపొందించాలని అని నేర్పించే గొప్ప పేరెంటింగ్ పాఠం ఇది. ప్రతి తల్లిదండ్రలు తప్పక తెలుసుకోవాల్సింది, నేర్చుకోవాల్సింది కూడా కదూ..!.

# కండలు తిరిగిన వైద్యురాలు..! ఏకంగా 600కి పైగా..



వైద్యులు అనగానే ఎలా ఉంటారో చెప్పాల్సిన పనిలేదు. ఎందుకంటే ఒక కళ్లజోడు..చూడగానే స్మార్ట్‌గానో లేదా ఓ మోస్తారు లావుగానో ఉంటుంది వారి ఆహార్యం. చాలామటుకు వైద్యులంతా ఇలానే ఉంటారనే చెప్పొచ్చు. కానీ అలాంటి మూసపద్ధతులన్నీ బద్దలు కొట్టి ఇక్కడొక వైద్యురాలు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తోంది. అంతేగాదు నెట్టింట ఆ వైద్యురాలు ఎవరా..? అంటూ చర్చలు మొదలయ్యాయి. చైనాలోని చాంగ్‌కింగ్‌లో 26 ఏళ్ల యాన్యన్ ఫోరెన్సిక్ డాక్టర్ బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ మాదిరిగా కండలు తిరిగిన వైద్యుడు. సాధారణంగా డాక్టర్లు కనిపించేలా స్మార్ట్‌గా కాకుండా..వెయిట్‌లిఫ్టర్ మాదిరిగా..ఉంటుందామె. ఆమె శరీరాకృతి వైద్యరంగంలో ఉండే మూసపద్ధతులకు అత్యంత విభిన్నంగా ఉంటుంది ఆమె ఆహార్యం. ఆ కారణంగానే ఆమె నెట్టింట హాట్‌టాపిక్‌గా మారింది.ఆమె అద్భుతమైన బలానికి, ఫిట్‌నెస్‌కి పేరుగాంచిన వైద్యురాలు. ఆమె చైనాలోని చాంగ్‌కింగ్ మునిసిపాలిటీలోని ఫోరెన్సిక్ ప్రయోగశాలలో పనిచేస్తున్న తొలి మహిళా ఫోరెన్సిక్ ఫాథాలజిస్ట్. ఆమె ఫోరెన్సిక్ మెడిసిన్‌లో పట్టా పొందిన వెంటనే విధుల్లో చేరారు. అప్పటి నుంచి దాదాపు 600కు పైగా మృతదేహాల అనుమానాస్పద మరణ కేసులను నిర్వహించింది.అంతేగాదు యాన్యన్ సుమారు 120 కిలోలు బరువులను ఎత్తగలదు. ఒంటి చేత్తో చైన్సా (%జష్ఘుఱఅయిష%) అనే శక్తివంతమైన పోర్టబుల్ కట్టింగ్ సాధనాన్ని ఆపరేట్ చేయగలదు. కేవలం మూడు నిమిషాల్లో బ్రెయిన్‌కి సంబంధించిన క్రానియోటమీ సర్జరీని పూర్తి చేస్తుందామె. ఈ విశిష్ట సామర్థ్యమే ప్రత్యేక మహిళా వైద్యురాలిగా గుర్తింపుతెచ్చి పెట్టాయి. ఆమె ఫిట్‌నెస్ శిక్షణ తన ఉద్యోగ విధులను సులభంగా నిర్వర్తించేందుకు ఎంతగానో ఉపకరిస్తుందట.ఎందుకుంటే తరుచుగా దాదాపు 150 కిలోలు వరకు బరువు ఉండే మృతదేహాలను కదలించడంలో ఈ దేహధారుడ్యం తనకు ఎంతగానో హెల్ప్ అవుతోందని చెబుతోంది యాన్యన్. అంతేగాదు తన సోషల్ మీడియా ఖాతాలో ఫిట్‌నెస్‌కి సంబంధించిన విషయాలను షేర్ చేసుకుంటుంటుంది. యాన్యన్ మహిళలు ఇలాంటి ఉద్యోగాలకు పనికిరారు అనే భావనను సవాలు చేయడమే లక్ష్యంగా తనను స్ట్రాంగ్‌గా చేసుకుంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తిస్తున్నానని చెబుతోంది.ఈ ఫోరెన్సిక్ రంగంలో ఇప్పటికీ వివక్ష ఉందని, కొన్ని సంస్థలు పురుషులకే ప్రాధాన్యత ఇస్తాయని వాపోయింది. అలాగే చాలామంది ప్రజలు తన వృత్తి పట్ల ప్రతికూలంగా మాట్లాడుతుంటారని, కనీసం షేక్‌హ్యాండ్ ఇవ్వడానికి కూడా నిరాకరిస్తారంటూ బాధగా చెప్పుకొచ్చింది. అయితే తాను అవేమి పట్టించుకోనని, తన వృత్తి ధర్మం ప్రకారం..చనిపోయిన మృతులకు న్యాయం చేకూరేలా తన వంతు సాయం చేస్తుంటానని పేర్కొంది యాన్యన్.ఆమెకు బాడీబిల్డర్‌గా ఫిట్‌నెస్‌పై దృష్టిపెట్టడం, వృత్తి రెండు కళ్లులాంటివి అని, అందుకే ఆ రెండింటికి సమన్యాయం చేస్తుంటానని చెబుతోంది. తన ఉద్యోగానుభవం..జీవితంలోని దర్భలమైన పరిస్థితులను గుర్తుచేస్తూ..ప్రతి క్షణాం మంచిగా ప్రవర్తించమనే పాఠాన్ని నేర్పిస్తుందని అంటోంది యాన్యన్.

# 52 ఏళ్లుగా కడుపులోనే టూత్ బ్రెష్..! ఐతే సడెన్‌గా..



అనుకోకుండా ఏదైనా వస్తువుని పొరపాటున మింగితే అప్పటికీ ఎలాంటి సమస్య తలెత్తదు కొందరికి. కానీ ఒక్కోసారి అనారోగ్యం పాలైనప్పుడూ లేదా శరీరంలో ఇమ్యూనిటీ పవర్ తగ్గినప్పుడూ..ఆ వస్తువు ప్రాణాంతకంగా మారిపోతుంది అందుకు నిదర్శనమే ఈ ఘటన.అసలేం జరిగిందంటే..ఈ విచిత్రమైన ఘటన చైనాలో చోటుచేసుకుంది. యంగ్ అనే 64 ఏళ్ల వ్యక్తి కొన్ని రోజుల క్రితం విపరీతమైన కడుపునొప్పితో ఆస్పత్రికి వచ్చాడు. అయితే ఇది గ్యాస్ నొప్పా లేక మరేదైనా అని క్షుణ్ణంగా పరిశోధించినా.. సమస్య ఏంటన్నది తేలలేదు. దీంతో అతడి జీర్ణవ్యవస్థలో ఏదైనా సమస్య ఉందా.. ? అని వైద్య పరీక్షలు చేస్తుండగా చిన్న పేగుల్లో ఒక వస్తువుని చూసి అవాక్కయ్యారు వైద్యులు.దాన్ని క్లియర్‌గా స్కాన్ చేయగా టూత్ బ్రష్ అని తేలింది. ఆ విషయమై సదరు పేషెంట్ యంగ్‌ని వైద్యులు ప్రశ్నించారు. అతడు తానెప్పుడో చిన్నతనంలో టూత్ బ్రెష్ మింగేసిన విషయం గుర్తు తెచ్చుకున్నాడు. సుమారు 12 ఏళ్ల వయసులో టూత్ బ్రష్‌ని మింగేశానని, అయితే తల్లిదండ్రులు తిడతారని ఆ విషయం వారికి చెప్పలేదని నాటి ఘటనను గుర్తుతెచ్చుకున్నాడు యంగ్. అది విని వైద్యులే కంగుతిన్నారు.ఏంటీ 52 ఏళ్లుగా కడుపులోనే ఈ టూత్ బ్రష్ ఉండిపోయిందా.. ? అని ఆశ్చర్యపోయారు వైద్యులు. నిజానికి టూత్ బ్రష్ పేగుల్లోకి చేరి తిరుగుతూ కణజాలాన్ని పంక్చర్ చేసే ప్రమాదం లేకపోలేదన్నారు. అలా జరిగితే పేగుల్లో చిల్లులు ఏర్పడి ప్రాణాంతకంగా మారుతుందన్నారు. కానీ ఇక్కడ యంగ్ విషయంలో అదృష్టవశాత్తు టూత్ బ్రష్ పేగు వంపులో చిక్కుకుపోయి..దశాబ్దాలుగా అక్కడే ఉండిపోయిందన్నారు వైద్యులు.అయితే ఇది ఇప్పుడు పేగుల్లో కదలడం మొదలవ్వడంతోనే.. యంగ్ విపరీతమైన కడుపునొప్పిని అనుభవించినట్లు తెలిపారు. అయితే వైద్యులు చాలా గంటలు శ్రమించి ఆ టూత్ బ్రష్‌ని విజయవంతంగా కడుపులోంచి వేరు చేశారు. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు ఐదు దశాబ్దాలుగా టూత్‌బ్రష్‌తోనే జీవించాడా వ్యక్తి.. ? అని ఆశ్చర్యపోతున్నారు. ఇన్నాళ్లు అతడికి ఎటువంటి హాని కలిగించకపోవడం అనేది నిజంగా అదృష్టం అని కామెంట్లు చేస్తూ పోస్టులు పెట్టారు.

# యూజ్డ్ కారు కొన్నారా?..బీమా మాటేంటి?



దేశంలో సెకండ్-హ్యాండ్ కార్ మార్కెట్ నానాటికీ పెరుగుతూపోతున్నది. ఒక్క గత ఏడాదే 54 లక్షలకుపైగా యూజ్డ్ కార్లు రీ సేల్ అయ్యా యి. 2024 మొత్తంగా అమ్ముడైన కొత్త కార్ల కంటే ఇవి ఎక్కువ కావడం గమనార్హం. ఇన్సూరెన్స్ ట్రాన్స్‌ఫర్‌ను తేలిగ్గా తీసుకోవద్దు%×అంబతీఘఅఎవ% ఎ దేశంలో సెకండ్-హ్యాండ్ కార్ మార్కెట్ నానాటికీ పెరుగుతూపోతున్నది. ఒక్క గత ఏడాదే 54 లక్షలకుపైగా యూజ్డ్ కార్లు రీ సేల్ అయ్యా యి. 2024 మొత్తంగా అమ్ముడైన కొత్త కార్ల కంటే ఇవి ఎక్కువ కావడం గమనార్హం. 41 లక్షలుగానే ఉన్నాయి మరి. ధర తదితర అంశాలు ఈ ట్రెండ్‌కు కారణం. అయితే సెకండ్ హ్యాండ్‌లో కారును కొంటున్నారుగానీ.. చాలామందిఈ సందర్భంగా ఒక్క విషయాన్ని తేలిగ్గా తీసుకుంటున్నారు. అదే బీమా పాలసీ బదిలీ.

**బీమా బదిలీలో చర్చకు తావులేదు**

మోటర్ వెహికిల్స్ చట్టం ప్రకారం.. కారును కొన్న తర్వాత 14 రోజుల్లోగా సదరు వాహనం ఓనర్‌షిప్ కొత్త ఓనర్‌కు తప్పక బదిలీ కావాల్సిందే. అయితే సంబంధిత ఇన్సూరెన్స్‌ను అప్‌డేట్ చేసుకోవడంలో ఆలస్యమైతే జరిమానాలు, ఇతరత్రా శిక్షల గురించి చట్టంలో స్పష్టత లేదు. కానీ పాత కారును కొన్నాక, దాని బీమా పాలసీని మన పేరు మీదకు మార్చుకోకపోతే.. ఓన్ డ్యామేజీ క్లెయిమ్ తిరస్కరణకు గురయ్యే వీలున్నది. ఇందుకు కారణం ఓనర్‌షిప్ సరిపోలకపోవడమే. కారు కొత్త ఓనర్ పేరు మీద ఉంటే.. ఆ కారు ఇన్సూరెన్స్ మాత్రం ఇంకా పాత ఓనర్ పేరు మీద ఉండటమే ఇక్కడొచ్చిన సమస్య. దీంతో ప్రమాదం జరిగినప్పుడు కొత్త ఓనర్‌పైనే ఆ ఖర్చుల భారం పడే అవకాశాలున్నాయి. ఇక బీమా పాలసీ బదిలీ కాకపోతే కారును కొన్నవారితోపాటు అమ్మినవారికీ రిస్కేనని బీమా ఇండస్ట్రీ నిపుణులు చెప్తున్నారు. కారు ప్రమాదం బారినపడితే, ట్రాఫిక్ నిబంధనల్ని మీరితే ఉండే న్యాయపరమైన సవాళ్లను పాత ఓనర్ కూడా ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు.

**బదిలీ ప్రక్రియ ఇదీ..**

నిజానికి కారు బీమా బదిలీ చాలాచాలా సులభమే. ఇందుకు ఏం చేయాలంటే?

కారు కొన్న తర్వాత ఆ కారుకు బీమా పాలసీని అందించిన సంస్థకు ఓనర్‌షిప్ బదిలీ విషయాన్ని వీలైనంత త్వరగా

తెలియజేయాలి.సంబంధిత ధ్రువపత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఫామ్ 29, 30 (ఆర్టీవో దగ్గర్నుంచి పొందవచ్చు), వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్‌సీ), పొల్యూషన్ సర్టిఫికెట్, ప్రస్తుత బీమా పాలసీ డాక్యుమెంట్స్, ఫైనాన్స్ ద్వారా వాహనం కొంటే.. నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ (ఎన్‌వోసీ), డ్రైవింగ్ లైసెన్స్ వంటివి అవసరం.అన్ని సర్టిఫికెట్లను అటు బీమా సంస్థకు, ఇటు ఆర్టీవోకు అందజేయాలి.వాహన తనిఖీలుంటాయి. బీమా కంపెనీనిబట్టి క్విక్ వెహికిల్ ఇన్‌స్పెక్షన్ అవసరం ఉంటుంది.ట్రాన్స్‌ఫర్ ఫీజును చెల్లించాలి. బీమా బదిలీ ప్రక్రియకు కొంత మొత్తాన్ని చార్జ్ చేస్తారు.బీమా బదిలీ పూర్తయితే కొత్త పాలసీదారుగా మీ పేరిట అప్‌డేటెడ్ పాలసీని బీమా కంపెనీ జారీ చేస్తుంది.గుర్తుంచుకోండి..బీమాను కేవలం ఓ పేపర్ వర్క్‌గానే చూడవద్దు. వాహనదారులకు ఇది అన్నిరకాల భద్రత అన్నది మరువద్దు. కాబట్టి వాహనాన్ని కొన్నా.. అమ్మినా బీమా అప్‌డేట్ అన్నది వీలైనంత త్వరగా చేసుకోవాలి. అప్పుడే న్యాయపరమైన ఇబ్బందుల నుంచి బయటపడవచ్చు. ఆర్థికపరంగా అనవసరపు ఖర్చులనూ అధిగమించవచ్చు

# ఒడిదొడుకులకు ఆస్కారం!




దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 739.87 పాయింట్లు లేదా 0.92 శాతం ఎగబాకి 80 వేల మార్కుకు ఎగువన 80,597.66 దగ్గర నిలిచింది. మార్కెట్ పల్స్‌దేశీయ స్టాక్ మార్కెట్లు ఎట్టకేలకు వరుస నష్టాల నుంచి కోలుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 739.87 పాయింట్లు లేదా 0.92 శాతం ఎగబాకి 80 వేల మార్కుకు ఎగువన 80,597.66 దగ్గర నిలిచింది. ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీ 268 పాయిం ట్లు లేదా 1.10 శాతం ఎగిసి 24,631.30 వద్ద స్థిరపడింది. 6 వారాల తర్వాత నమోదైన లాభాలివి. అయినప్పటికీ ఈ వారం మదుపరులు కొనుగోళ్లు, అమ్మకాల మధ్య ఊగిసలాటకు గురికావచ్చన్న అంచనాలున్నా యి. డొనాల్డ్ ట్రంప్.. భారత్‌పై టారిఫ్‌లపట్ల స్పందించే తీరు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేయవచ్చు మరి. అయితే భారత రుణ పరపతిని ప్రముఖ గ్లోబల్ క్రెడిట్ రేటింగ్స్ ఏజెన్సీ స్టాండర్డ్ అండ్ పూర్స్ దాదాపు 2 దశాబ్దాల తర్వాత పెంచడం, రిటైల్-హోల్‌సేల్ ద్రవ్యోల్బణ గణాంకాలు తగ్గుముఖం పట్టడం వంటివి కలిసొస్తే పెట్టుబడులకు వీలు లేకపోలేదు. ఇక ఎప్పట్లాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమేనని చెప్పవచ్చు. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 24,300పాయింట్లస్థాయి కీల కమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,100 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,900-25,100 స్థాయికివెళ్లవచ్చనికూడా చెప్తున్నారు.గమనిక.: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడుదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఫ్లాట్ ఎం రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్.. గృహ రుణగ్రహీతలకు ఏది ఉత్తమం?




గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. గృహ రుణం తీసుకునేటప్పుడు రుణగ్రహీ తలు వడ్డీరేట్లపై వివేకంతో నిర్ణయం తీసుకోవాలి. లేకపోతే లక్షల రూపాయల్లో నష్టపోవాల్సి ఉంటుంది. ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్, రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ గురించి మీకు తెలుసా? వాటి మధ్య తేడాలు? ఏది లాభమో పరిశీలిస్తే..

**ఫ్లాట్ రేట్ అంటే?**

రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్ అంటే.. మీరు తీసుకున్న మొత్తం రుణంపై ఎంచుకున్న కాలపరిమితి అంతా వడ్డీరేటు ఒకేలా ఉంటుంది. ఏ రకంగానూ ఇందులో మార్పుండదు. ఫలితంగా మీ నెలవారీ ఈఎంఐలు రుణం ఆరంభంలో ఎలా ఉంటాయో.. రుణం ఆఖర్లో కూడా అలాగే ఉంటాయి. ఇందులో వడ్డీని రుణగ్రహీతలు అధికంగా చేయాల్సి వస్తుంది. రుణంపై ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో ఈఎంఐ ఎంత? ఉంటుంది అన్నది ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్‌లోనూ

**రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్ అంటే?**

తీసుకున్న రుణంలో నెలనెలా చెల్లించగా మిగిలిన అసలు రుణ మొత్తాల ఆధారంగానే వడ్డీని ఈ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్ విధానంలో లెక్కిస్తారు. అంటే ప్రతీ నెలా వడ్డీ మొత్తాలు తగ్గుతూపోతాయన్నమాట. ఒకవేళ బ్యాంక్ తమ వడ్డీరేట్లకు కోత పెడితే మీ ఈఎంఐలు సైతం తగ్గుతాయి. లేదా కాలపరిమితి తగ్గుతుంది. దీనివల్ల రుణగ్రహీతపై చాలాచాలా వడ్డీభారం దిగొస్తుంది. ఆన్‌లైన్‌లో లభించే క్యాలిక్యులేటర్ ద్వారా పరిశీలించవచ్చు.

**ఉదాహరణ..**

సురేశ్, మహేశ్ వేర్వేరుగా రూ.15 లక్షల గృహ రుణాన్ని 8.5 శాతం వార్షిక వడ్డీరేటుకు 25 ఏండ్ల కాలపరిమితితో తీసుకున్నారు. అయితే సురేశ్ రెడ్యూసింగ్ బ్యాలెన్స్ ఇంట్రెస్ట్ రేట్‌ను ఎంచుకున్నాడు. కానీ మహేశ్ ఫ్లాట్ ఇంట్రెస్ట్ రేట్‌తో తీసుకున్నాడు. దీంతో సురేశ్ ఈఎంఐ రూ.12,078గా, రుణంపై చెల్లించే వడ్డీ రూ.21,23,522గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.36,23,522 చెల్లించాల్సి వస్తున్నది. అయితే మహేశ్ ఈఎంఐ రూ.15,625గా, వడ్డీ రూ.31,87,500గా ఉన్నాయి. మొత్తం 25 ఏండ్లలో రూ.46,87,500 చెల్లించాల్సి వస్తున్నది. దీంతో రెడ్యూసింగ్ బ్యాలెన్స్ రేట్‌ను ఎంచుకోవడం వల్ల సురేశ్‌కు ఇంటి రుణంపై రూ.10,63,978 మేర వడ్డీ భారం తగ్గినట్టవుతున్నది

# కొత్తగా కారు కొనాలనుకుంటున్నారా..? దీపావళి ఆగండి..!



ఈ ఏడాది అక్టోబర్ నాటికి వస్తు సేవల పన్నుని సరళీకృతం చేసి, పన్ను రేట్లను తగ్గించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగంలో తెలిపారు. ఈ మార్పులు అమలైతే దీపావళి నాటికి ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల ధర తగ్గే అవకాశాలున్నాయి. ఎ ఈ ఏడాది అక్టోబర్ నాటికి వస్తు సేవల పనుని సరళీకృతం చేసి, పన్ను రేట్లను తగ్గించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రసంగంలో తెలిపారు. ఈ మార్పులు అమలైతే దీపావళి నాటికి ప్యాసింజర్ కార్లు, ద్విచక్ర వాహనాల ధర తగ్గే అవకాశాలున్నాయి. దేశీయ డిమాండ్‌ను పెంచడమే ప్రభుత్వ లక్ష్యం, ఇది సాధారణ ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రస్తుతం, ప్రభుత్వం చాలా వస్తువులపై 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం చొప్పున పన్ను విధిస్తోంది. కొత్త సంస్కరణల ప్రకారం.. సరళీకృతం చేయడానికి, రెండు శ్లాబులుగా విభజించేందుకు సిద్ధమవుతున్నది. 5 శాతం (మెరిట్), 18 శాతం శ్లాబ్‌లను తీసుకురానున్నట్లు తెలుస్తున్నది. ప్రస్తుతం కార్లు, ద్విచక్ర వాహనాలపై 28 శాతం పన్ను విధిస్తున్నారు. 18 శాతానికి తగ్గించే అవకాశం ఉంది.దాంతో వాహనాలను కొనుగోలు చేసే సమయంలో దాదాపు 5శాతం నుంచి పదిశాతం వరకు ఆదా చేసే అవకాశం ఉంటుంది. కొత్త జీఎస్టీ రేటు అమలులోకి వస్తే రూ.10లక్షల కంటే తక్కువ ధర ఉన్న ఎంట్రీ లెవల్ ద్విచక్ర వాహనాలు, చిన్న కార్ల వినియోగదారులకు పెద్ద ప్రయోజనం చేకూరుతుంది. వాహనాల ధరలు తగ్గడమే కాకుండా ఆటోమొబైల్ విడిభాగాల ధరలు దిగిరానున్నాయి. తయారీ ఖర్చును ప్రభావితం చేస్తుంది. వాహనాల ఉత్పత్తి సైతం దిగి వస్తుంది. అలాగే, విడిభాగాల ధర తగ్గింపు కారణంగా వాహనాలరుదాపై భారం తగ్గుతుంది. ముఖ్యంగా ద్విచక్ర వాహన కంపెనీలు చాలా కాలంగా ఈ పన్ను తగ్గింపును డిమాండ్ చేస్తున్నాయి. సమాచారం ప్రకారం, ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను స్లాబ్ మునుపటిలాగే 5 శాతంగా ఉంటుంది.అదే సమయంలో లగ్జరీ కార్లపై ఉన్న పన్ను యథావిధిగా కొనసాగించే అవకాశాలున్నాయి. దాంతో పాటు ప్రభుత్వం పరిహార సెస్‌ను ప్రయాణికుల వాహనాలపై సైతం వర్తిస్తుంది. మరోవైపు, పొగాకు వంటి ఉత్పత్తులపై 40 శాతం పన్ను విధించాలని సిఫార్సు చేసినట్లు సమాచారం. పన్ను తగ్గింపు కారణంగా, ఆటోమొబైల్స్ మాత్రమే కాకుండా, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా తగ్గనున్నాయి. ఇది దేశీయ వినియోగం, వాణిజ్యం రెండింటినీ పెంచుతుంది. తద్వారా మొత్తం ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని భావిస్తున్నారు. మంత్రుల బృందం (%+శీవీ%) సిఫార్సులను %+ు% కౌన్సిల్ త్వరలో చర్చిస్తుందని, త్వరలో అమలు చేయడానికి ప్రయత్నాలు జరుగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే ప్రజలు దాని ప్రయోజనాలను పొందడమే లక్ష్యం' అని మంత్రిత్వ శాఖ తెలిపింది. దీపావళి నాటికి అంటే అక్టోబర్-నవంబర్‌లో కొత్త పన్ను రూల్స్ అమలులోకి వస్తాయని భావిస్తున్నారు

# మహీంద్రా నయా ఈవీ.. ప్రారంభ ధర రూ.27.79 లక్షలు




దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త ఈవీ మాడల్‌ను పరిచయం చేసింది. వారెన్ బ్రదర్స్‌తో కలిసి తీర్చిదిద్దిన బీఈ 6 బ్యాట్‌మెన్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ లిమిటెడ్ ఎడిషన్‌లో కేవలం 300 యూనిట్లు మాత్రమే విక్రయిస్తున్నట్టు ప్రకటించింది. ముంబై, ఆగస్టు 15: దేశీయ ఆటోమొబైల్ దిగ్గజం మహీంద్రా అండ్ మహీంద్రా సరికొత్త ఈవీ మాడల్‌ను పరిచయం చేసింది. వారెన్ బ్రదర్స్‌తో కలిసి తీర్చిదిద్దిన బీఈ 6 బ్యాట్‌మెన్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ లిమిటెడ్ ఎడిషన్‌లో కేవలం 300 యూనిట్లు మాత్రమే విక్రయిస్తున్నట్టు ప్రకటించింది. ఈ కారు ప్రారంభ ధర రూ.27.79 లక్షలుగా నిర్ణయించింది. ఈ నెల 23న బుకింగ్‌లు ప్రారంభించనున్న సంస్థ%ఔ%బుకింగ్ చేసుకున్నవారికి వచ్చే నెల 20 నుంచి డెలివరీ చేయనున్నట్టు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.మరో నాలుగు ఎస్‌యూవీలుఎస్‌యూవీల విభాగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా మహీంద్రా అడుగులు వేస్తున్నది. ఒకేసారి నాలుగు మాడళ్లను ఆవిష్కరించింది. మాడ్యులర్, మల్టీ-ఎనర్జీ ఎన్‌యూ-ఐక్యూ ప్లాట్‌ఫామ్ ఆధారంగా ప్రపంచాన్ని ఆకట్టుకునే నాలుగు ఎస్‌యూవీలను డిజైన్ చేసింది. మహీంద్రా రీసెర్చ్ వ్యాలీలో రూపొందించిన ఈ వాహనాలు రెండేండ్ల తర్వాత అందుబాటులోకి రానున్నాయి

# ఏటీఎంలలో పెరుగుతున్న చిన్న నోట్లు




ఏటీఎంలలో రూ.500 నోట్లతోపాటు చిన్న నోట్లు (రూ.200, రూ.100 నోట్లు) కూడా ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి. ఏటీఎంలలో రూ.500 నోట్లతోపాటు చిన్న నోట్లు (రూ.200, రూ.100 నోట్లు) కూడా ఎక్కువగా అందుబాటులో ఉంటున్నాయి. రూ.500 నోట్లను రద్దు చేస్తున్నట్టు ఇటీవల మీడియా, సోషల్ మీడియాల్లో వార్తలు చక్కర్లు కొట్టిన నేపథ్యంలో ఇది ప్రాధాన్యంగా మారింది.నిజానికి ఈ అంశంపై ఇటీవలే కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో వివరణ ఇచ్చిన విషయం తెలిసిందే. రూ.500 నోట్లను రద్దుచేసే యోచనదీ లేదని.. అయినప్పటికీ ఏటీఎంల ద్వారా చిన్న నోట్ల చలామణిని పెంచుతున్నట్టు ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.ప్రజల అవసరాల దృష్ట్యానే ఇదంతా అని వివరించారు. కాగా, ఈ ఏడాది సెప్టెంబర్ 30నాటికి కనీసం 75 శాతం ఏటీఎంలు, వచ్చే ఏడాది మార్చి 31కల్లా 90 శాతం బ్యాంకుల్లో తప్పనిసరిగా రూ.100, రూ.200 నోట్లు కూడా అందుబాటులో ఉంచాలని ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ చేసింది

# క్రమంగా దిగొస్తున్న బంగారం ధరలు.. కారణం అదే..!



బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గింది. బంగారం ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. అంతర్జాతీయంగా వాణిజ్య ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన అతి విలువైన లోహాల నుంచి ఈక్విటీలకు తరలించడంతో వీటి ధరలు కుప్పకూలుతున్నాయి. వరుసగా రెండోరోజు మంగళవారం పదిగ్రాముల బంగారం ధర రూ.1,000 తగ్గింది. ఢిల్లీ బులియన్ మార్కెట్ ముగిసేసమయానికి పుత్తడి ధర రూ.1,01,520కి పరిమితమైంది. అంతకుముందు ఇది రూ.1,02,520గా ఉన్నది. పసిడి దిగుమతులపై ఎలాంటి టారిఫ్‌లు విధించబోమని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేయడంతో వీటి ధరలు భారీగా తగ్గాయని అబాన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సీఈవో చింతన్ మెహతా తెలిపారు. దీనికి వెండి ధరలు భారీగా పడిపోయాయి. రూ.2 వేలు తగ్గిన కిలో వెండి రూ.1.12 లక్షలకు పరిమితమైందోల్డ్ ఈటీఎఫ్‌ల్లో తగ్గిన పెట్టుబడులుపెట్టుబడులను ఆకట్టుకోవడంలో గోల్డ్ ఈటీఎఫ్‌లు విఫలమవుతున్నాయి. వరుసగా మూడో నెల జూలైలోనూ గోల్డ్ ఈటీఎఫ్‌ల్లోకి పెట్టుబడులు రూ.1,256 కోట్లకు పరిమితమయ్యాయి. జూన్‌లో వచ్చిన రూ.2,081 కోట్లతో పోలిస్తే 40 శాతం తగ్గాయని ఆంఫీ తాజాగా విడుదల చేసిన నివేదిక వెల్లడించింది. అధిక ధరలతోపాటు ప్రతీకార సుంకాల విధిం పు కొనసాగుతుండటంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన నెలకొన్నదని, దీంతో వరుస నెలల్లో పెట్టుబడులు భారీగా తగ్గుతున్నాయని వెల్లడించింది

# ఇక గంటల్లోనే చెక్ క్లియరెన్స్.. తప్పనున్న కస్టమర్ల పడిగాపులు



ఇక బ్యాంకుల్లో సమర్పించిన చెక్కులు వేగంగా క్లియర్ కానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 4 నుంచి ఓ కొత్త విధానాన్ని పరిచయం చేయనున్నది మరి. దీంతో ప్రస్తుతం రెండు పనిదినాలు పడుతున్న చెక్ క్లియరెన్స్‌ల అక్టోబర్ 4 నుంచి స్పీడ్: ఆర్బీఐముంబై, ఆగస్టు 13: ఇక బ్యాంకుల్లో సమర్పించిన చెక్కులు వేగంగా క్లియర్ కానున్నాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) అక్టోబర్ 4 నుంచి ఓ కొత్త విధానాన్ని పరిచయం చేయనున్నది మరి. దీంతో ప్రస్తుతం రెండు పనిదినాలు పడుతున్న చెక్ క్లియరెన్స్‌ల సమయం.. కొద్ది గంటల్లోకి తగ్గిపోనున్నది. చెక్కులు స్కానై, ఆ తర్వాత బ్యాంకుల్లో జమై, ఆపై పాసైపోనున్నాయి. ఇదంతా కొద్ది గంటల వ్యవధిలోనే జరిగిపోతుందని ఆర్బీఐ అంటున్నది. ఇప్పుడు బ్యాంక్‌లో క్లియరెన్స్ కోసం చెక్ వేస్తే.. గరిష్ఠంగా మరుసటి రోజుగానీ పని కావట్లేదు. సెలవు దినాలు వస్తే మరింత ఆలస్యం అవుతున్న విషయం తెలిసిందే. కానీ త్వరలో బ్యాంక్‌లో చెక్ సమర్పించిన రోజే అది క్లియర్ అవుతుందని ఆర్బీఐ చెప్తున్నది

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
శుక్రవారం 22 - 08 - 2025







# ప్రభాస్ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఊహించలేదు

టాలీవుడ్‌లో ప్రభాస్ తొలి సినిమా ఈశ్వర్‌లో మెప్పించిన కోలీవుడ్ ముద్దుగుమ్మ శ్రీదేవి విజయ్ కుమార్. అంతకుముందే తమిళంలో చాలా చిత్రాలు చేసిన శ్రీదేవి.. రుక్మిణి మూవీతో తెలుగులో అడుగుపెట్టింది. టాలీవుడ్‌లోనూ చాలా సినిమాల్లో తనదైన నటనతో మెప్పించింది. తెలుగులో చివరిసారిగా వీర చిత్రంలో కనిపించిన శ్రీదేవి.. చాలా ఏళ్ల తర్వాత రీ ఎంట్రీ ఇస్తోంది. నారా రోహిత్ హీరోగా వస్తోన్న సుందరకాండ మూవీలో కనిపించనుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూకు హాజరైన శ్రీదేవి విజయ్ కుమార్ ప్రభాస్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల్లో ఒకటని.. తొలి సినిమాతోనే మాస్ హీరోగా మెప్పించారని అన్నారు. ఆ సినిమా సమయంలోనే ప్రభాస్ స్టార్ అవుతాడని మేము అనుకున్నామని తెలిపింది. కానీ ఈ రేంజ్‌కు వెళ్తాడని ఎవరు కూడా ఊహించలేదని శ్రీదేవి వెల్లడించింది. ప్రభాస్ చాలా మంచి వ్యక్తి అని.. ఒకరికి చెడు జరగాలని అస్సలు అనుకోరని అన్నారు. ఆయనది చిన్నపిల్లాడి మనస్తత్వమని శ్రీదేవి పేర్కొంది. కాగా. సుందరకాండ చిత్రాన్ని వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ కామెడీ ఎంటర్‌టైనర్‌లో శ్రీదేవి కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రంలో వృతి వాఘాని హీరోయిన్‌గా నటించారు. సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 27న విడుదల కానుంది.



# ఎస్ఎస్ఎంబీ 29 కోసం ఎస్ఎస్ రాజమౌళి కొత్త ప్రయోగం.. జంగిల్ సఫారీ రైడ్ అందుకేనా..?

గ్లోబల్ స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి సినిమా అంటే విజువల్స్ ఎలా ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. జక్కన్న వీఎఫ్ఎక్స్ పార్ట్ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంటుంది. అందుకు మగధీర, ఈగ, బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలే ఉత్తమ ఉదాహరణగా చెప్పొచ్చు. అందుకే భారతీయ సినీ చరిత్రలో జక్కన్న సినిమాలు చాలా ప్రత్యేకమైనవిగా నిలిచాయి. కాగా ఇప్పుడిక ఎస్ఎస్ఎంబీ 29 సినిమాతో బిజీగా ఉన్నాడు ఎస్ఎస్ రాజమౌళి. మహేశ్ బాబు లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ ఆఫ్రికన్ అడ్వెంచరస్ ప్రాజెక్ట్‌గా రాబోతుంది. భారత్‌లో కొన్ని కీలక షెడ్యూల్స్ షూట్ చేసిన జక్కన్న టీం నెక్ట్స్ షెడ్యూల్ కోసం ప్రస్తుతం నైరోబిలో ల్యాండ్ అయింది. ఇప్పటికే మూవీ హీరోయిన్ ప్రియాంకా చోప్రా ప్రైడ్ ల్యాండ్స్ (సింహాలకు ఆవాసమైన సవన్నా భూభాగం)లో సఫారీ రైడ్ చేసి హైనా, హిప్పోపొటామస్, ఆస్ట్రిచ్, ఆఫ్రికన్ బఫెలో లాంటి వాటిని కెమెరాలో బంధించి ఆ ఫొటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఇక ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు, మూవీ లవర్స్ సినిమా గురించి ఆసక్తికర చర్చ తెరపైకి తెచ్చారు. ఇంతకీ విషయమేంటంటే ఈ సినిమా కోసం జక్కన్న సీజీ వర్క్‌కు బదులు కొత్త మెథడ్‌ను ఫాలో అవుతున్నాడని చర్చించుకుంటున్నారు. సినిమాలోని సన్నివేశాలను రియలిస్టిక్‌గా చూపించి అభిమానులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లేందుకు జక్కన్న టీం నైరోబీలోని జంగిల్‌లో సఫారీ రైడ్ చేస్తూ ఇలా జంతువులను షూట్ చేస్తున్నారని అంటున్నారు. సెరెంగెటి నేషనల్ పార్క్ టాంజానియాతోపాటు ఇతర లొకేషన్లలో నెక్ట్స్ షెడ్యూల్ కొనసాగనుంది. అంటే సీజీకి బదులు కెమెరాతో తీసిన రియలిస్టిక్ సీన్లను సినిమాలో చూపించనున్నాడన్నమాట. మేకర్స్ ముందుగా చెప్పినట్టుగానే ఈ చిత్రం అద్భుతమైన గ్లోబల్ యాక్షన్ అడ్వెంచరస్ డ్రామా కాబోతుందని తాజా వార్తలు మరోసారి హింట్ ఇచ్చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమారన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నాడు. మరి రాబోయే రోజుల్లో ఎస్ఎస్ రాజమౌళి టీం నుంచి ఏదైనా అధికారిక అప్‌డేట్ వస్తుందేమో చూడాలి.



# జయ్ దేవరకొండ కింగ్‌డమ్.. మాస్ సాంగ్ వచ్చేసింది!

విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ కింగ్‌డమ్. గౌతమ్ తిన్ననూరి డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ మూవీలో భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా మెప్పించింది. జూలై 31న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం నాలుగు రోజుల్లోనే రూ.80 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. తాజాగా ఈ మూవీ నుంచి సూపర్ హిట్ సాంగ్ మేకర్స్ రిలీజ్ చేశారు. రగిలే రగిలే అంటూ సాగే మాస్ సాంగ్ ఫుల్ వీడియోను విడుదల చేశారు. ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌ను తెగ ఆకట్టుకుంటోంది. ఈ పాటకు అనిరుధ్ రవిచందర్ సంగీతమందించారు. కాగా.. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు.



# ట్విస్ట్‌తో ఓటీటీలోకి పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు.. ఇంతకీ ఏం మార్పులు చేశారో తెలుసా..?

టాలీవుడ్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్ పోషించిన చిత్రం హరిహరవీరమల్లు జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా హరిహరవీరమల్లు పార్ట్-1 జులై 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైంది. అయితే భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద అభిమానులను నిరాశపరిచింది. సినిమాలో వచ్చే కొన్ని సన్నివేశాలపై భారీ ఎత్తున ట్రోల్స్ వెల్లువెత్తాయి. కాగా థియేటర్లలో అంతగా ఇంప్రెస్ చేయలేకపోయిన ఈ చిత్రం ఓటీటీలో తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు రెడీ అయింది. కేవలం నాలుగు వారాల వ్యవధిలోనే ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చింది హరిహరవీరమల్లు. ఈ మూవీ ప్రస్తుతం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా పలు మార్పులతో ఓటీటీ వెర్షన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చారు మేకర్స్. ఓటీటీ మూవీ లవర్స్ కోసం కొన్ని సన్నివేశాలను ట్రిమ్ చేశారు. వీఎఫ్ఎక్స్ హార్స్ రైడింగ్ సెకండాఫ్‌లో పవన్ కల్యాణ్ విల్లు ఎక్కుపెట్టే సన్నివేశాలపై ప్రేక్షకులు, అభిమానుల పెద్ద ఎత్తున ట్రోల్స్ వచ్చిన విషయం తెలిసిందే. తుఫాను వచ్చే సమయంలో వారి మధ్య జరిగే ఘర్షణకు సంబంధించిన సీన్లను తీసివేశారట. ఓటీటీ వెర్షన్‌లో ఈ సన్నివేశాలను పూర్తిగా తొలిగించారని ఇన్‌సైడ్ టాక్. కొత్త వెర్షన్ ప్రకారం అసుర హననం పాట తర్వాత పార్ట్ 2 అనౌన్స్‌మెంట్‌తో సినిమా ముగియనుంది. బాబీ డియోల్‌తో ఎదురుపడే సన్నివేశాలు, సైక్లోన్ ఫైట్ సహా 15 నిమిషాలు ఓటీటీ వెర్షన్‌లో తీసేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ కట్స్ తీసేయగా ప్రస్తుతం హరిహరవీరమల్లు ఓటీటీ రన్‌టైం 2 గంటల 33 నిమిషాలన్నమాట. మరి ఓటీటీలో ఎలాంటి ఇంప్రెషన్ కొట్టేస్తుందో చూడాలి. పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కిన ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. ఈ మూవీని ఏఎం రత్నం సమర్పణలో మేఘ సూర్య ప్రొడక్షన్ బ్యానర్‌పై ఏ దయాకర్‌రావు నిర్మించారు.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332